చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

గురువారం
హైదరాబాద్
03.04.2025

సంపుటి : 15 సంచిక: 204
పేజీలు: 8 వెల: రూ.5

@ChattamTV



# ముంబైకి జైశ్వాల్ గుడ్‌బై

**స్పోర్ట్స్ :** యంగ్ బ్యాట్స్‌మన్ యశస్వి జైస్వాల్ షాకింగ్ నిర్ణయం తీసుకున్నాడు. దేశవాళీ టోర్నీల్లో కొంతకాలం నుంచి ముంబై తరఫున ఆడుతున్న అతడు.. ఉన్నట్టుండి ఆ జట్టుకు గుడ్‌బై చెప్పాడు. ఈ మేరకు ముంబయి క్రికెట్ అసోసియేషన్‌కు లేఖ రాశాడు. గోవాకు మారేందుకు తనకు ఎన్‌వోసీ ఇవ్వాలని కోరాడు. అతడి అభ్యర్థనను జట్టు పాలక వర్గం కూడా అంగీకరించినట్లు సమాచారం. “ఇది చాలా ఆశ్చర్యకరమైన పరిణామం. ఇలాంటి నిర్ణయం తీసుకోవడం వెనుక ఏదైనా కారణం ఉండొచ్చు. అతడి రిక్వెస్ట్‌ను అంగీకరించి జట్టు నుంచి రిలీవ్ చేశాం” అని ముంబై క్రికెట్ అసోసియేషన్ అధికారి ఒకరు వెల్లడించారు. వ్యక్తిగత కారణాలతోనే తాను జట్టు మారుతున్నట్లు జైస్వాల్ తన లేఖలో పేర్కొన్నాడు.



# టాప్ ర్యాంకుల్లో గిల్, పాండ్య

- టీ20 టాప్ 3 బ్యాటర్లలో ముగ్గురు మనోళ్లే
- వన్డేల్లో మూడు, ఐదో స్థానాల్లో రోహిత్, కోహ్లీ
- టీ20ల్లో నంబర్ వన్ బౌలర్‌గా డఫీ

ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తాజాగా ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఇందులో భారత ఆటగాళ్లు మరోసారి సత్తాచాటారు. టీ20 బ్యాటింగ్ విభాగంలో టాప్ 10లోనే భారత్ నుంచి ముగ్గురు బ్యాటర్లు చోటు సంపాదించుకున్నారు. రెండో స్థానంలో అభిషేక్ శర్మ (829 పాయింట్లు), నాలుగో స్థానంలో తిలక్ వర్మ (804), ఐదో ర్యాంకులో సూర్య కుమార్ యాదవ్ (739) ఉన్నారు. ఆసీస్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ (856)దే అగ్రస్థానంలో నిలిచారు. ఆల్‌రౌండర్ విభాగంలో స్టార్ ప్లేయర్ హార్దిక్ పాండ్య (252) అగ్రస్థానంలో నిలిచారు. ఇక టాప్ 10లో మరో ఇతర భారత జట్టు ప్లేయర్ చోటు సంపాదించుకోలేదు. 12వ స్థానంలో అక్షర్ పటేల్ (161) కొనసాగుతున్నాడు. బౌలర్ల విభాగంలో 3,7,10వ స్థానంలో వరుణ్ చక్రవర్తి (706), రవి బిష్ణోయ్ (674), అర్షదీప్ సింగ్ (653) ఉన్నారు.

**వన్డేల్లో..**

వన్డేల్లో భారత క్రికెటర్ శుభ్‌మన్ గిల్ (784) అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. పాక్ ఆటగాడు బాబర్ అజామ్ (777) రెండో స్థానంలో ఉన్నాడు. కెప్టెన్ రోహిత్ శర్మ (756) మూడో స్థానం, విరాట్ కోహ్లీ (736) ఐదో స్థానం, శ్రేయస్ అయ్యర్ (704) ఎనిమిదో స్థానంలో ఉన్నారు. బౌలర్ల జాబితాలో టాప్ 10లో ఇద్దరు ప్లేయర్లు చోటు దక్కించుకున్నారు. కుల్‌దీప్ యాదవ్ (650) ఒక్క స్థానం మెరుగుపర్చుకుని మూడో స్థానంలో నిలవగా... రవీంద్ర జడేజా (616) ఒక స్థానం ముందుకు జరిగి 9వ ర్యాంకులో నిలిచాడు. ఆల్ రౌండర్ల జాబితాలో జడేజా పదో స్థానాన్ని దక్కించుకున్నాడు.

**కివీస్ తొలి బౌలర్‌గా..**

టీ20ల్లో కివీస్‌కు చెందిన బౌలర్ జాకబ్ డఫీ (723 పాయింట్లు) అగ్రస్థానంలోకి దూసుకొచ్చాడు. ఇలా ఏ ఫార్మాట్‌లోనైనా టాప్ ర్యాంక్‌ను అందుకొన్న కివీస్ పేస్ బౌలర్‌గా నిలిచాడు. నాలుగు స్థానాలను ఎగబాకి అగ్రస్థానంలోకి చేరాడు. అంతకుముందు 2018లో న్యూజిలాండ్ నుంచి స్పిన్నర్ ఇష్ సోధి మాత్రమే టాప్‌లో నిలిచాడు.

# ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు పెంపు




- మళ్లీ పొడిగించిన ప్రభుత్వం
- ఏప్రిల్ 30కు చాన్స్

**చట్టం హైదరాబాద్:** లేఅవుట్ల రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) రాయితీ గడువును తెలంగాణ ప్రభుత్వం పొడిగించింది. ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. గత నాలుగేళ్లుగా పెండింగులో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే వీలును ప్రభుత్వం కల్పించిన విషయం తెలిసిందే. ఎల్ఆర్ఎస్ ఫీజును 25% రాయితీతో చెల్లించేందుకు మార్చి 31 వరకు గడువు ఇచ్చింది. ఆ గడువును ఏప్రిల్ 30 వరకు పొడిగిస్తూ బుధవారం నిర్ణయం తీసుకుంది. రాయితీపై ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించినప్పటికీ ఆశించిన మేర రిజిస్ట్రేషన్లు జరగలేదు. ప్రజల నుంచి ప్రభుత్వం అనుకున్నంతమేర స్పందన రాలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పొడిగింపు నిర్ణయం తీసుకుంది.

**రూ.వెయ్యి కోట్ల ఆదాయం..**

మార్చి 31 వరకు ఎల్ఆర్ఎస్ తో రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటివరకు రూ.వెయ్యి కోట్లకుపైగా ఆదాయం వచ్చిన సంగతి తెలిసిందే. మున్సిపాలిటీల పరిధిలో మొత్తం ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 15.27 లక్షలు రాగా.. తిరస్కరణకు గురైన దరఖాస్తులు 15,894గా ఉన్నాయి. ప్రాసెస్ అయిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 6.87 లక్షలు కాగా.. ఎల్ఆర్ఎస్ ఫీజు పెండింగ్ ఉన్న దరఖాస్తులు 8.65 లక్షలు. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన దరఖాస్తులు 2.6 లక్షలు కాగా.. ప్రొసీడింగ్స్ ఇచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 58,032 అని అధికారులు తెలిపారు.

## నాలుగేండ్లు స్పీకర్ చర్యలు తీసుకోకపోతే

# చూస్తూ ఉండాల్సిందేనా?

### ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసులో సుప్రీం కామెంట్స్

- స్పీకర్ తరపున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ
- విచారణను వాయిదా వేసిన సుప్రీంకోర్టు
- తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ



**న్యూఢిల్లీ:** ఎమ్మెల్యేల అనర్హతపై నాలుగేళ్లు స్పీకర్ చర్యలు తీసుకోకపోయినా కోర్టులు చూస్తూ ఉండాల్సిందేనా అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. కోర్టులు రాజ్యాంగ పరిరక్షకులుగా వ్యవహరిస్తాయని జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారిన వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. తెలంగాణ స్పీకర్ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా తగిన చర్యలు తీసుకోలేదని సుప్రీంకోర్టులో ఇటీవల బీఆర్ఎస్ నేతలు పిటిషన్ దాఖలు చేశారు. ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై గత వారం వాదనలు ముగిశాయి. తాజాగా స్పీకర్ తరఫున రోహత్గీ వాదనలు వినిపిస్తూ పలు అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. “స్పీకర్‌కు రాజ్యాంగం కల్పించిన విశేషాధికారాలను కోర్టులు హరించలేవు. ఒకసారి ఆయన నిర్ణయం తీసుకున్నాకే జ్యుడిషియల్ సమీక్షకు అవకాశముంటుంది. స్పీకర్ కాలపరిమితితో నిర్ణయం తీసుకోవాలని కోర్టు చెప్పడం భావ్యం కాదు. ఒకవేళ సూచనలు చేస్తే స్వీకరించాలా? లేదా? అనేది స్పీకర్ నిర్ణయమే. ఒక రాజ్యాంగ వ్యవస్థపై మరో రాజ్యాంగ వ్యవస్థ పెత్తనం చేయలేదు” అని ముకుల్ రోహత్గీ వాదించారు. అనంతరం జస్టిస్ బీఆర్ గవాయ్ స్పందిస్తూ సరైన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు చెప్పలేమా? ఆయనకు విజ్ఞప్తి చేయడమో.. ఆదేశించడమో చేయలేమా అని ప్రశ్నించారు. అనంతరం రోహత్గీ స్పందిస్తూ ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన వారంలోనే పిటిషన్ వేశారన్నారు. ఒకదాని తర్వాత మరొక రిట్ పిటిషన్లు దాఖలు చేస్తూ వచ్చారని.. కనీసం ఆలోచించే అవకాశం కూడా లేకుండా పిటిషన్లు వేశారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ముకుల్ రోహత్గీ వాదనల్లో జస్టిస్ బీఆర్ గవాయ్ జోక్యం చేసుకున్నారు. కోర్టులు రాజ్యాంగ పరిరక్షకులుగా వ్యవహరిస్తాయని చెప్పారు. నాలుగేళ్లు స్పీకర్ చర్యలు తీసుకోకపోతే కోర్టులు చూస్తూ ఉండాల్సిందేనా? అని ప్రశ్నించారు. ఫిరాయింపుపై పిటిషనర్ల ఇష్టానుసారం స్పీకర్ వ్యవహరించలేరని రోహత్గీ అన్నారు. “2024 మార్చి 18న పిటిషనర్లు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. 2025 జనవరి 16న 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. స్పీకర్ తన విధులు నిర్వర్తిస్తున్నారు” అని కోర్టుకు తెలిపారు. అసెంబ్లీ కార్యదర్శి తరపున వాదనలు వినిపించేందుకు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి సమయం కోరడంతో తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది.




# ప్రకృతి విధ్వంసాన్ని వ్యతిరేకించాలి

- ఆ భూములు హెచ్ సీయూకే చెందుతాయి

**చట్టం బషీర్ బాగ్:** గచ్చిబౌలిలోని హెచ్ సీయూ భూములను యధాతథంగా వర్సిటీకే కేటాయించాలని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క డిమాండ్ చేశారు. బుధవారం హైదర్ గూడలోని ఎన్ఎస్ఎస్ లో ప్రపంచ పర్యావరణ సంస్థ అధ్యక్షుడు భద్ర, పీడీఎస్ యూ నాయకుడు విజయ్ తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. 15 రోజులుగా హెచ్ సీయూ భూముల విషయంలో జరుగుతున్న పోరు.. విద్యా వాతావరణాన్ని దెబ్బతీస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కారు వర్సిటీ భూములపై కన్నేసిందని ఆమె ఆరోపించారు. ప్రకృతి విధ్వంసాన్ని జనం వ్యతిరేకించాలని విమలక్క పిలుపునిచ్చారు. హెచ్ సీయూలోని జీవ వైవిధ్యాన్ని రక్షించుకోవాలన్నారు. స్టూడెంట్లపై పోలీసుల లాఠీచార్జ్ ను విమలక్క ఖండించారు. అక్రమ కేసులను ఎత్తివేయాలని ఆమె డిమాండ్ చేశారు. హెచ్ సీయూలో ఉన్న పోలీసులను వెనక్కి రప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# మీరు హామీ ఇచ్చి కేంద్రంపై నెపమా?

### బీసీ రిజర్వేషన్ల పెంపు మీ పరిధిలో లేకపోతే, ఎలా హామీ ఇచ్చారు?

- బీసీ రిజర్వేషన్లు పెంచడం ఇష్టం లేకనే రేవంత్ రెడ్డి ఈ డ్రామాలాడుతున్నరు
- రాష్ట్ర మంత్రివర్గంలో బీసీల శాతం ఎంత?
- సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఫైర్



**చట్టం హైదరాబాద్:** బీసీ రిజర్వేషన్ల పేరు చెప్పి ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర బీసీ సంఘాల ముసుగులో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో ధర్నాకు దిగడం 42 శాతం రిజర్వేషన్ల అమలు నుంచి తప్పించుకునే ప్రయత్నంగానే బీజేపీ తెలంగాణ చూస్తోందని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్ పై బుధవారం ఆయన ఓ ప్రకటనలో స్పందించారు. బీసీ రిజర్వేషన్లు కల్పించడంలో రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని మరోసారి నిరూపితమైందని ఆయన తెలిపారు. బీసీలను కేవలం ఓటుబ్యాంకుగానే చూస్తున్న రేవంత్ రెడ్డికి ఎంతసేపూ వారిని వాడుకొని వదిలేయాలన్న ఆలోచనే తప్పితే వారి అభివృద్ధి పట్టదన్నారు. “బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతామని మీరు హామీ ఇచ్చి ఇప్పుడు కేంద్రంపై నెపం ఎలా నెడుతారు? బీసీ రిజర్వేషన్ల పెంపు మీ పరిధిలో లేకపోతే, ఎలా హామీ ఇచ్చారు? బీసీ రిజర్వేషన్లు పెంచడం ఇష్టం లేకనే రేవంత్ రెడ్డి ఈ డ్రామాలాడుతున్నారు. రేవంత్ రెడ్డి అసలైన బీసీ ద్రోహి. రేవంత్ రెడ్డి బీసీలకు ఇచ్చిన ఏ హామీని అమలు చేయలేదు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో అధికారంలోకి వచ్చిన 6 నెలల్లో బీసీ రిజర్వేషన్లు పెంచుతామని చెప్పారు, తర్వాత మరచిపోయారు. ప్రజల నుంచి ముఖ్యంగా బీసీల నుంచి తీవ్రమైన ఒత్తిడి రావడంతో మరో గత్యంతరం లేక 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును పాస్ చేశారు తప్పితే, బీసీల బాగు కోరి కాదు. బీసీ సంక్షేమం కోసం ఏడాదికి రూ.20,000 కోట్లు చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామన్నారు. కానీ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్ లలోనూ ఇచ్చిన హామీలను అమలు చేయలేదు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సమగ్ర సర్వేలో బీసీల జనాభా 46% అని చెప్తున్నారు, మీ మంత్రివర్గంలో 46 శాతం బీసీలు ఉన్నారా? సగానికి పైగా ఉన్న బీసీలకు మీరిచ్చిన మంత్రి పదవులు రెండంటే రెండే. దీనిని బట్టే తెలుస్తుంది బీసీల మీద మీకు ఎంత ప్రేమ ఉందో. ప్రత్యేక ఎంబీసీ మంత్రిత్వ శాఖ అన్నారు, మరి ఏమైంది? అధికారంలోకి వచ్చి దగ్గర దగ్గర ఏడాదిన్నర కావొస్తుంది, ఇంకెప్పుడు ప్రత్యేక ఎంబీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేస్తారు? రేవంత్ రెడ్డి బీసీలకు చేసిన మోసాల చిట్టా చాలా పెద్దది”అంటూ మండిపడ్డారు.



# పార్లమెంట్ భవనాన్ని వక్ఫ్ ఆస్తి అంటారు

- బిల్లుపై విపక్షాలు అసత్యాలు ప్రచారం చేశాయి
- ఈ బిల్లు ముస్లిం మతవిశ్వాసలకు విఘాతం కలిగించదు
- ఇది కేవలం ఆస్తుల నిర్వహణకు సంబంధించినదే
- ముస్లిం ప్రతినిధులు సైతం ఈ బిల్లును ఆహ్వానించారు
- వక్ఫ్ బిల్లుపై లోక్‌సభలో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు

**ఢిల్లీ :** కేంద్ర ప్రభుత్వం బుధవారం లోక్‌సభ ముందుకు వక్ఫ్ సవరణ బిల్లును తీసుకువచ్చింది. కేంద్ర మైనార్టీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు బిల్లు ప్రవేశపెట్టిన అనంతరం సభలో ప్రసంగించారు. ఈ బిల్లుపై అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకున్నామని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ బిల్లును తీసుకురాకపోతే.. పార్లమెంట్ భూమిని కూడా వక్ఫ్ ఆస్తిగా చెబుతారని అన్నారు. “బిల్లు గురించి విపక్షాలు అసత్య ప్రచారం చేశాయి. అందులోని అంశాలను లేవనెత్తి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. 1954లో తొలిసారి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చింది. అది అప్రజాస్వామికం అని ఆనాడు ఎవరూ చెప్పలేదు. పార్లమెంట్ ఉభయ సభ్యులతో కూడిన జేపీసీకి అభినందనలు. మొత్తం 284 ప్రతినిధులు, 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వక్ఫ్ బోర్డులు జేపీసీలో తమ వాదనలు వినిపించాయి. మేం బిల్లులో కొన్ని సానుకూల మార్పులు చేస్తే.. మమ్మల్ని ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఈ బిల్లు తీసుకురాకపోతే.. కొందరు పార్లమెంట్ భవనాన్ని కూడా వక్ఫ్ ఆస్తిగా పేర్కొంటారు” అని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ స్పందనకు గతంలో ఏఐయూడీఎఫ్ చీఫ్ బద్రుద్దీన్ అజ్మల్ చేసిన వ్యాఖ్యలు కారణం. దేశ రాజధానిలోని పార్లమెంట్ భవనం, దాని పరిసర ప్రాంతాలు వక్ఫ్ ఆస్తికి సంబంధించినవని అజ్మల్ అప్పట్లో వాదించారు.

**పేద ముస్లింల కోసమే..**

వక్ఫ్ బిల్లు ముస్లిం సమాజానికి చెందిన మత విశ్వాసాలకు ఎలాంటి ఆటంకం కలిగించదని కిరణ్ రిజిజు అన్నారు. ఇది కేవలం ఆస్తుల నిర్వహణకు సంబంధించిన విషయం మాత్రమే. ఈ బిల్లుకు మద్దతు ఇచ్చేవారు, వ్యతిరేకించేవారు ఎప్పటికీ గుర్తుండిపోతారు. పేద ముస్లింలకు వక్ఫ్ ఆస్తులను ఉపయోగించాలి. వారిని అలా వదిలేయకూడదు. వారి ఉన్నతి కోసం మోడీ ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకుంటే ఎందుకు వ్యతిరేకిస్తున్నారు..? ముస్లిం ప్రతినిధులు ఆ బిల్లును ఆహ్వానించారు. వీలైనంత త్వరగా దీనికి ఆమోదం లభించాలని ఆ వర్గంలోని పేదలు కోరుకుంటున్నారు. అలాగే రిజిస్టర్ చేసిన ఆస్తి విషయంలో ఎవరూ జోక్యం చేసుకోరు. ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలతో ముస్లిం మహిళలు, పిల్లలకు వారి హక్కులు దక్కుతాయి. ప్రభుత్వ భూమి విషయంలో వివాదం తలెత్తితే కలెక్టర్ కంటే పైస్థాయి వ్యక్తి తీర్పు ఇవ్వాలంటూ జేపీసీ చేసిన ప్రతిపాదనను మేం అంగీకరించాం” అని రిజిజు స్పష్టత ఇచ్చారు.

# అర్హులకే సన్నబియ్యం ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం



**చట్టం , వికారాబాద్:** ప్రతి పేద కుటుంబానికి క్వాలిటీతో కూడిన సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తామని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.బుధవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో పాత గంజిలోని చౌక ధర దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... ప్రజా పంపిణీ పథకంలో భాగంగా రేషన్ కార్డు ఉన్న అర్హులైన ప్రతి పేద కుటుంబానికి 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసినట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో కలెక్టర్ ప్రతీక్ జైన్, అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్, డీసీసీబీ డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్డీవో వాసుచంద్ర, సివిల్ సప్లయ్ ఆఫీసర్ మోహన్ బాబు, తహసీల్దార్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

**శేరిలింగంపల్లిలో..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం చందా నగర్ లోని జీహెచ్ఎంసీ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే అరికె పూడి గాంధీ, జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్‌తో కలసి లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శాసనసభ నియోజకవర్గంలో సన్న బియ్యం పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని, ప్రజా ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డ్ కలిగిన లబ్ధిదారులు అందరూ సన్న బియ్యంతో సంతృప్తిగా భోజనం చేయాలనే ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
గురువారం
03.04.2025


# అలుపెరుగని యోధుడు.. మరాఠ సామ్రాజ్యాధిపతి ఛత్రపతి శివాజీ

- **నేడు శివాజీ వర్ధంతి సందర్భంగా ప్రత్యేక కథనం**





గెలుపు,ఆత్మవిశ్వాసం, పట్టుదల, కృతనిశ్చయం, నిరంతర సాధన, ముందుకెదగడం గురించి ఆలోచించేవారిని మాత్రమే విజయం వరిస్తుందని ఛత్రపతి శివాజీ జీవితాన్ని పరిశీలిస్తే తెలుస్తుంది.అందుకే నేటి యువతకు కూడా శివాజీ ఆదర్శం. అఖండ భారతావనిలో నేటికి గుర్తుంచుకొని,వారి ఆశయాలను ఆదర్శంగా నిలుపుకొని, ధైర్యసాహసాలు, ప్రతిభ, తెలివితేటలు, పోరాటపటిమ, ఎత్తుకు పై ఎత్తులు,కార్యసాధన కొరకు కఠోరశ్రమ, వీటన్నింటికి మారుపేరుగా భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ వర్దంతి నేడు.

శివాజీ క్రీ.శ. 1630 వ సంవత్సరం ఫిబ్రవరి 19వ తేదీన పూణే జిల్లాలోని జున్నార్ పట్టణం దగ్గర గల శివనేరి కోటలో షాహాజీ, జిజియాబాయి పుణ్యదంపతులకు జన్మించిన శివాజీ, తల్లి జిజియాబాయి సంరక్షణ, బైరంఖాన్ శిక్షణ, గురువు సమర్ధ రామదాసు ఆశిస్సులతో తన ప్రతిభను మెరుగుపరుచుకుంటు సామ్రాజ్య నేతలను గడగడలాడించిన గెరిల్లా యోధుడు శివాజీ. శివాజీ తల్లి అతనికి పుట్టిన భూమి పైన, ప్రజల పైన ప్రేమ కలుగునట్లు నేర్పిన విద్యాబుద్ధుల వల్ల, రామాయణ భారత భాగవత ఇతివృత్తాల వల్ల నేర్చుకున్న మంచిని మరియు సకల యుద్ధవిద్యలు తెలుసుకొన్న శివాజీ మరాఠా సామ్రాజ్య స్థాపనే లక్ష్యంగా తన ప్రణాళికలను అమలు చేసాడు. 17 ఏళ్ళ వయసులో శివాజీ మొట్టమొదటి యుద్ధం చేసి బిజాపూర్ సామ్రాజ్యానికి చెందిన తోర్నా కోటను సొంతం చేసుకున్నాడు. మరో మూడేళ్ళలో కొండన, రాజ్‌ఘడ్ కోటలను సొంతం చేసుకొని పూణే ప్రాంతాన్నంతా తన స్వాధీనంలోకి తెచ్చుకున్నాడు.

శివాజీ తమ కోటలను స్వాధీనం చేసుకోవడం చూసి ఆదిల్షా, యుద్ధ భయంకరుడుగా పేరు పొందిన అఫ్జల్ ఖాన్‌ను శివాజీ పైకి యుద్ధానికి పంపించాడు. శివాజీ మెరుపుదాడులు, గెరిల్లా యుద్ధ పద్ధతులు తెలుసుకొన్న అఫ్జల్ ఖాన్ అతడిని ఓడించడానికి కుయుక్తులు పన్నాడు. వాటిని గుర్తించి శివాజీ తాను యుద్ధానికి సిద్ధముగా లేనని చర్చలకు ఆహ్వానించాడు. ప్రతాప్‌ఘడ్ కోట దగ్గర సమావేశమవడానికి ఇద్దరూ అంగీకరించారు. అఫ్జల్ ఖాన్ సంగతి తెలిసిన శివాజీ ఉక్కు కవచాన్ని ధరించి పిడిబాకు లోపల దాచుకొని వెళ్లి, గుడారంలో చర్చలు జరుపుతుండగా అఫ్జల్ ఖాన్ దాచుకున్న కత్తితో శివాజీ పైన దాడి చేసినపుడు ఉక్కు కవచం వల్ల శివాజీ తప్పించుకొని, గుడారం నుండి బయటకు పారిపోతున్న అఫ్జల్ ఖాన్ ను చంపివేశాడు.తనకంటే బలవంతుడైన, ధైర్యవంతుడైన మరియు తెలివైనవాడైన అఫ్జల్ ఖాన్ ను చంపడంలో,అఫ్జల్ పథకాన్ని ముందుగానే పసిగట్టి శివాజీ తన చేతులకు పులిగోళ్లను తొడుక్కుని హతమార్చాడం చూస్తే శివాజీ యుద్ధప్రణాళిక ఎలా ఉంటుందో మనం ఊహించవచ్చు. యుద్ధ తంత్రాలలో మాత్రమే కాకుండా పరిపాలనా విధానంలో కూడా శివాజీ భారతదేశ రాజులలో అగ్రగణ్యుడు. మంత్రిమండలి, విదేశాంగ విధానం, పటిష్ఠమయిన గూఢచారి వ్యవస్థ, ప్రజలకోసమే ప్రభువు అన్న సూత్రం, మహిళల పట్ల అపారమైన గౌరవం,వ్యక్తిగత విలాసాలకు ఎటువంటి వ్యయం చేయక ప్రజల సంక్షేమం కోసమే పాటు పడ్డాడు.

1666లో ఔరంగజేబు తన యాభయ్యవ పుట్టినరోజు సందర్భంగా శివాజీని, అతని ఆరేళ్ళ కొడుకు శంభాజీని ఆగ్రాకు అహ్వానించి సభలో అవమానపరచడాన్ని సహించలేక శివాజీ బయటకు వెళ్తుండగా భటులు చుట్టుముట్టి శివాజీ ని బంధించారు. తన కొడుకుతో బందీగా ఉన్న శివాజీ ఎలాగయినా తప్పించుకోవాలని ప్రయత్నిస్తూ చివరకు ఇద్దరూ పళ్ళబుట్టల్లో దాక్కొని తప్పించుకొన్నారు. ఏకాగ్రత, నిరంతరసాధన, అనునిత్యం తాను సాధించవలసిన అంశం గురించే ఆలోచించడం, ప్రతికూల పరిస్థితులను జాగరూకతలో అధిగమించడం ద్వారానే శివాజి తన లక్ష్యాన్ని చేరుకోగలిగాడనడానికి ఏన్నో ఉదాహారణాలు ఉన్నాయి. మరాఠా సామ్రాజ్యం ముగిసేవరకు శివాజీ ఏర్పాటు చేసిన సైనిక వ్యవస్థ నిలిచి ఉంది. పటిష్ఠమయిన నౌకా దళాన్ని, ఆశ్వికదళాన్ని ఏర్పాటు చేయడం,ఎనిమిది నెలలు పంటలు పండించే రైతులు కూడా నాలుగు నెలలు యుద్ధ నైపుణ్యాలను నేర్చుకోవడం చూస్తే శివాజీ ముందుచూపు అర్థం అవుతుంది.

శత్రు దుర్భేధ్యమయిన కొండనకోటను స్వాధీనం చేసుకొనుటకు తానాజీ తన అనుచరులతో రహస్యంగా ఆ కోటను కొద్దిరోజులపాటు క్షుణ్ణంగా అధ్యయనం చేసి, ఒకవైపు ఎటావాలుగా ఉన్న కొండనుగుర్తించి ఆ కొండ పైకి 'యశ్వంతి ' అనే పేరుకల ఉడుముకు తాడు కట్టి కొండ పైకి విసిరి, తాడు సహాయంతో పైకి వెళ్ళినవారు అందించిన తాళ్ళను పట్టుకొని సైన్యం కోటలోకి చేరెలా ప్రణాళిక అమలు చేసి, కోటను అక్రమించుకున్నాడు. మారాఠాలకు రాజపుత్రులకు జరిగిన ఈ భీకరపోరులో మరాఠాలు గెలిచినా తానాజీ మరణించాడు. ఈ వార్త విన్న శివాజీ 'కోటను గెలిచాము కానీ సింహాన్ని పోగొట్టుకొన్నాము అన్నాడు. సింహంవలె పోరాడిన తానాజీ గౌరవార్థం కొండన కోట పేరును సింహఘడ్‌గా మార్చాడు.

శివాజీ రాజనీతిజ్ఞతను మెచ్చి జూన్ 6, 1674న రాయఘడ్ కోటలో వేద పఠనాల మధ్య శివాజీని క్షత్రియ రాజులందరికీ అధిపతిగా కీర్తిస్తూ 'ఛత్రపతి ' అని బిరుదును ప్రదానం చేసారు. నిస్వార్థంగా ప్రజలకు సేవచేయడం, తాను చేస్తున్న పనిపట్ల అంకితభావం, మచ్చలేని వ్యక్తిత్వం ఆయన అనుచరులకు, ప్రజలకు ఆదర్శంగా నిలిచాయి. భారతదేశాన్ని ఎందరో రాజులో ఏలినప్పటికీ ఈ లక్షణాలే శివాజీని గొప్పరాజుగా చేసాయి.

27 ఏళ్ళపాటు యుద్ధాలలో గడిపి హిందూ రాజులకు ఆదర్శంగా నిలిచి సువిశాల మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి శివాజీగా ఖ్యాతి పొందిన శివాజీ రాజే భోంస్లే ఏప్రిల్ 3, 1680 లో రాయఘడ్ కోటలో మరణించాడు.ఒక కార్యం తలపెట్టినప్పుడు సానుకూల దృక్పథం కలిగి ఉండి అవరోధాలు, అపజయాలు ఎదుర్కొంటు ,సంకల్పబలం, పట్టుదల, అంకితభావం, సమయస్ఫూర్తి, నైపుణ్యం, సానుకూల దృక్పథంతో ఎన్నో కోటలను స్వాధీనపరుచుకొని అలుపెరుగని పోరాటాలు చేసిన ధీశాలి శివాజీ.

**గడప రఘుపతిరావు**
**రాష్ట్రఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత.**
**9963499282**
**raghupatiraog@gmail.com**

## కందకుర్తి రోడ్ల పైన దుర్వాసనతో దర్శనమిస్తున్న చెత్త చెదారం



**చట్టం రెంజల్ :** రెంజల్ మండలం కందకుర్తి గ్రామంలో గ్రామ పంచాయతీ అధికారులు తడి చెత్త, పొడి చెత్త పోగుచేసి కందకుర్తి, పేపర్ మిల్ మధ్య రహదారి రోడ్ల పైన వెళ్లే చోధకులకు దుర్వాసనతో తడి చెత్త, పొడి చెత్త దర్శనమిస్తున్నాయి. ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపంతో గ్రామపంచాయతీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తడి చెత్త, పొడి చెత్త పోగుచేసి ఒకే దగ్గర నిల్వ ఉంచడం వలన దుర్వాసన, దోమలు వలన అనారోగ్యంతొ బాధపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో మురికి నీరుతో నిండిన డ్రైనేజీలు శుభ్రం చేయకపోవడం వలన దోమలు, ఈగలు తో మలేరియా, డెంగీ వ్యాధులు సోకి అనారోగ్యల పాలు అవుతున్నామని తెలిపారు. గ్రామ ప్రజలు సమస్యలను గ్రామపంచాయతీ అధికారులకు విన్నవించడానికి వెళ్లినప్పుడు అధికారులు అందుబాటులో లేకపోవడంతొ మండిపడ్డారు రోడ్ల పైన దర్శనమిస్తున్న చెత్త చెదారం తొలగించి అనారోగ్యాల పాలు కాకుండా దుర్వాసన నుండి విముక్తి కల్పించాలని గ్రామస్తులు కోరారు.

## బాధితులకు సెల్ ఫోన్లు అందజేసిన ఎస్సై బొజ్జ మహేష్



**చట్టం, ఎల్లారెడ్డి:** మొబైల్ ఫోన్స్ పోగొట్టుకున్న బాధితులకు ఫోన్స్ రికవరీ చేసి బుధవారం ఎస్సై బుజ్జి మహేష్ అందజేశారు. ఎస్సై బొజ్జ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం... ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో నెల్లి జ్యోతి Redmi కంపెనీ మొబైల్ గత ఐదు నెలల క్రితం అక్టోబర్ 09 తారీకున తన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నానని అదే నెల 19వ తారీఖున ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారన్నారు. అలాగే రాజశేఖర్ కు సంబంధించిన Realme కంపెనీ కి సంబంధించిన మొబైల్ ఫోన్ మూడు నెలల క్రితం జనవరి 19వ తారీఖున ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో పోగొట్టుకున్నాడని జనవరి 23వ తారీకున ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారని అన్నారు. సదరు బాధితుల ఫిర్యాదు మేరకు రెండు మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బుధవారం నెల్లి జ్యోతి మరియు రాజశేఖర్ సదరు బాధితులకు ఇవ్వడం జరిగిందని ఎస్సై బొజ్జ మహేష పేర్కొన్నారు.

## తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ



**చట్టం ఎల్లారెడ్డి:** ఎల్లారెడ్డి మండలం మత్తమాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెల్ల రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్నబియ్యం కార్యక్రమాన్ని బుధవారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మత్తమాల గ్రామ అధ్యక్షులు సాల్మన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజా సంక్షేమం కోసం పాటు పడే పార్టీ అని అందులో భాగంగా తెల్ల రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్న బియ్యం ఇవ్వటం దేశంలో నే మొట్ట మొదటి రాష్ట్రం అని అన్నారు. ఈ పథకానికి ప్రవేశ పెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి, స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ కు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు, ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన మత్తమాల గ్రామ ప్రజలు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఉషా గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి, మత్తమాల సొసైటీ వైస్ చైర్మన్ పద్మారావు, చిత్తరంజన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం గ్రామ పెద్దలు పాల్గొన జరగింది.

## నేరాల నియంత్రణలో ప్రత్యేక దృష్టి పెట్టాలి

- **డయల్100 పై తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరించాలి:**
- **జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపిఎస్.**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక రూపొందించుకోవాలని ,పెండింగ్ కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపిఎస్ సూచించారు.పోక్సో, ఎస్సీ ఎస్టీ కేసుల దర్యాప్తుల్లో మరింత నాణ్యత ప్రమాణాలను పాటించాలని, పెండింగ్ ఉన్న కేసులలో త్వరగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తిచేసి నింధితులను అరెస్టు చేసి త్వరగా చార్జిషీట్ దఖాలు చేయాలని సూచించారు.శాంతిభద్రతల పరిరక్షణ చర్యల్లో అన్ని స్థాయిలకు చెందిన పోలీసు అధికారులు పగడ్బందీగా వ్యవహరించాలని,నేరాల చెదనలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలని అధికారులను ఆదేశించారు.మొదటగా పోలీస్ స్టేషన్ల వారిగా నమోదైన గ్రేవ్ కేసులు,మహిళలపై నేరాలు,ఆస్తి నేరాలు, పోక్సో కేసులు,మిస్సింగ్ కేసులు, గంజాయి,రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించిన సమాచారంతో పాటు,పెండింగ్ కేసులు వాటి పరిష్కారం కోసం తీసుకుంటున్న చర్యలు,నేరాల నియంత్రణకు కోసం పకడ్బందీగా వ్యవహారించాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు..పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతి డయల్ 100 కాల్స్ పట్ల తక్షణమే స్పందిస్తూ త్వరగతిన సంఘటన స్థలాలకు చేరుకొని సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు.ప్రతి పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి, పేకాట, పిడిఎస్ రైస్, గుడుంబా,ఇతర చట్ట వ్యతిరేకమైన నేరాలు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కేసులు నమోదు చేయాలని, ఇతర చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశించారు.రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని,ఓవర్ స్పీడ్,ట్రిపుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, సదన్ కుమార్, మధుకర్, ఎస్.ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను చట్టపరంగా పరిష్కరించండి



- **భైంసా లో లో గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల.**

**చట్టం, భైంసా :**భైంసా పట్టణం లో గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పలు క్యాంప్ కార్యాలయంలో పలు ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల. బుధవారం ఫిర్యాదుదారుల నుండి వచ్చినటువంటి ప్రతి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని భైంసా ఏఎస్పి అవినాష్ కుమార్ కు తెలిపారు. భరోసా సెంటర్ సిబ్బందితో పలు కేసుల్లో కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ చేయటం జరిగింది. జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయం లో జిల్లా భరోసా సెంటర్ లొ అనుభజ్ఞులైన కౌన్సిలర్స్ చేత కొన్ని కేసులలో క్షణికావేశంలో దూరంగా ఉంటున్న వారికి కౌన్సెలింగ్ ఇచ్చి వారి మనస్పర్ధలు దూరం చేయటం జరిగింది, బాధిత కుటుంబ సభ్యులు చాలా హర్షం వ్యక్తం చేశారు. ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి భైంసా సబ్ డివిజన్ లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రతి బుధవారం భరోసా సెంటర్ సిబ్బంది అందుబాటులో ఉంటారు కాబట్టి అనుభవజ్ఞులైన కౌన్సిలర్ ల యొక్క సేవలు వినియోగించుకోవాలని తెలియజేసారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో అవినాష్ కుమార్ ఐపిఎస్, ఇన్స్పెక్టర్ లు గోపినాథ్, మల్లేష్, భైంసా పట్టణ ఎస్ఐ శ్రీనివాస్ యాదవ్, భైంసా రూరల్ ఎస్ఐ శంకర్, ప్రొబేషనరీ మహిళా ఎస్ఐ సుప్రియ, భరోసా సెంటర్ సిబ్బంది జ్యోతి, శిరీష, క్యాంప్ ఇన్చార్జి రఘువీర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ

- **మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం శ్యామల**



**చట్టం నస్రుల్లాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ప్రతి ఒక్కరికి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని, కామారెడ్డి జిల్లా, నస్రుల్లాబాద్ మండలం మైలారం గ్రామంలో ఉమ్మడి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం శ్యామల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందించాలని లక్ష్యంతో, బుధవారం రోజు సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెరిక శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ హనుమంతరావు, నాయకులు మహేందర్ గౌడ్, ధర్మయ్య, గ్రామ సెక్రెటరీ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మైలారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చట్టం నస్రుల్లాబాద్:** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లో భాగంగా కామారెడ్డి జిల్లా మైలారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం శ్యామల శ్రీనివాస్. అనంతరం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెరిక శ్రీనివాస్ మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోకూడదు అని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం , ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలో, రైతులు, ధాన్యాన్ని వికరించాలని ఆయన రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, సొసైటీ చైర్మన్ హనుమంతరావు, సీఈఓ నరేందర్, మాజీ సర్పంచ్ సాయిరాం యాదవ్, మహేందర్ గౌడ్, ధర్మయ్య, సొసైటీ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**చట్టం, బోథ్ ప్రతినిధి :** సోనాల మండలంలోని సోనాల గ్రామానికి చెందిన నవ తెలంగాణ రిపోర్టర్ రాథోడ్ దేవిదాస్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి బాధిత కుటుంబానికి పరామర్శించారు. మృతికి గల గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, పి ఎ సీ ఎస్ డైరెక్టర్లు గొల్ల రాజ, అబ్రాహార్, మైనార్టీ నాయకులు రైముద్దీన్, అబుద్ పాల్గొన్నారు.

## హనుమాన్ స్వాములకు మండల బిక్ష




**చట్టం, బీర్కూర్ :** బీర్కూర్ మండలం బైరాపూర్ గ్రామంలో విట్టలేశ్వర ఆలయంలో బుధవారం అంగీర్గ పద్మ,దుబాయ్ విట్టల్ గౌడ్ దంపతుల పెద్ద కుమారుడు అంగీర్గ సంజీవ్ గౌడ్ ఆధ్వర్యంలో హనుమాన్ మాలదార స్వాములకు మండల బిక్ష బుధవారం నాడు ఏర్పాటు చేశారు. అనంతరం శ్రీ ఆంజనేయ స్వామికి అభిషేకం,హనుమాన్ మాలదారులు పూజా కార్యక్రమం నిర్వహించి ఆంజనేయ స్వామి వారికీ నైవేద్యం సమర్పించి బిక్షనూ స్వికరించారు. బిక్ష అనంతరం స్వాములకూ పండ్ల పంపిణి చేశారు. కుటుంబ సభ్యులకూ శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని హనుమాన్ స్వాములు ఆశీర్వదించారు. ఈ ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్రెడ్డి



**చట్టం, ముస్తాబాద్:** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని చౌక ధరల దుకాణాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంకగా ప్రారంభించిన టువంటి సన్న బియ్యం పంపిణీ అర్హులైన లబ్దిదారులకు సన్న బియ్యం ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న మొట్టమొదటి రాష్ట్రం తెలంగాణ అని, ఉగాది రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించినటువంటి ఈ సన్నబియ్యం కార్యక్రమం ద్వారా పేద ప్రజలు సన్న బియ్యం అందుతున్నాయని, గత ప్రభుత్వాలలో ఎన్నడూ లేని విధంగా ఇలా పేద ప్రజలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పట్ల వారి అభివృద్ధి పట్ల ఉన్న శ్రద్ధ కి నిదర్శనం అని, దొడ్డు బియ్యం వలన రైస్ మిల్ వాళ్ళు కు తప్ప ఎవరికి లాభం చేకూరలేదని అన్నారు. లబ్దిదారులు ఇలాంటి పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముస్తాబాద్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు, మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్, దీటి నరసింహులు, సద్ది మధుసూదన్ రెడ్డి, రంజాన్ నరేష్, ఆగుల్ల రాజేశం, శీల ప్రశాంత్, విజయ్, ఉచిడి బాల్రెడ్డి, నల్ల బాలెల్ళు, రేషన్ షాప్ డీలర్లు కట్కూరి శ్యాంసుందర్, మీస శారద, మీస పూలమ్మ తాళ్ల నవీన్ రెడ్డి, లు మరియు లబ్దిదారులు పాల్గొన్నారు.

## నేడు లోకేశ్వరంలో జై బాబు జై భీమ్ జై సవిధాన్ కార్యక్రమం



**చట్టం, లోకేశ్వరం :** ఏఐసీసీ దేశవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జై బాపు జై భీం జై సంవిధాన్ అనే కార్యక్రమం లో భాగంగా లోకేశ్వరం మండలంలోని బాగాపూర్ గ్రామంలో రేపు అనగా గురువారం ఉదయం 9 గంటలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ మీనాక్షి నటరాజన్, ముథోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు బోస్లే నారాయణరావు పటేల్ ఆదేశాల మేరకు జై బాబు జై భీమ్ జై సాయిరాం అని కార్యక్రమం ఉంటుందని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశం నకు నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు హరి రావు రామ్ భూపాల్ నిర్మల్ జిల్లా ఇంచార్జి, ఉర్దూ అకాడమి చైర్మన్ తహర్ బీన్ అందన్, కేంద్ర మాజీ మంత్రివర్యులు శ్రీ సముద్రాల వేణుగోపాల చారి మాజీ శాసనసభ్యులు విఠల్ రెడ్డి లోకేశ్వరం మండల ఇన్చార్జి రామేశ్వర్ రెడ్డి (నిర్మల్ మాజీ ఎంపీపీ) విచ్చేస్తున్నారు. కావున లోకేశ్వరం మండల సమస్త కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంనకు సకాలంలో హాజరై యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని లోకేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు

## బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**చట్టం, కుంటాల :** ముథోల్ నియోజకవర్గ పవర్ రామారావ్ పటేల్ ఆదేశానుసారం బుధవారం నిర్మల్ జిల్లా కుంటాల మండలాలోని ఓల గ్రామ అనుబంధ గ్రామమైన రాజాపూర్ గ్రామానికి చెందిన జ్యోతి అడే సుమన్ బాయికి రాష్ట్ర ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ చెక్కులు అందచేయడం జరిగింది.. ఈ కార్యక్రమం లో వైస్ ఎం పి పి పసుల నవీన్ ఎంపీటీసీ కట్ట రవి,రాజు, రమేష్ ,జాదవ్ శ్రీకాంత్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

CHATTAM NEWS
చట్టం సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## భైంసా కాలనీ సమస్యలను పరిష్కరించండి



**చట్టం, భైంసా :** భైంసా పట్టణంలోని స్థానిక ఏఎస్పీ కార్యాలయంలో అవినాష్ కుమార్ తో కలిసి పలు విషయాలపై మాట్లాడారు. కాలనిలోనీ సమస్యల ను పరిష్కరించండి కంబ్లే సాహెబ్ రావు నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో ఏఎస్పీ అవినాష్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి రంజాన్ పండుగ కూ చాలా ప్రశాంత వతవరణంలో జరిపించారని జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిలకు అవినాష్ ధన్యవాదములు తెలిపారు. కాలనిలో గత కొన్ని నెలలుగా చోరీలు లకు కొంత మంది పాల్పడుతున్నారు అని మరియు కాలోని వసూలు బయందనలో బతుకుతున్నారు అని కలొని వసి కంబ్లే సాహెబ్ రావు మాట్లాడేరు. పార్ది బైపాస్ రోడ్డు మధ్యానికి బానిస ఐన వల్ల అడ్డాగా మారింది బైపాస్ వైపు ఆడవాళ్ళు పని నిమిత్తం బైటికి వెళ్ళాలి అంటే బయంగా ఉంది అని మాట్లాడేరు. కాలనీలో పోలీసు బందోబస్తును పెంచాలి అని కోరినారు. పోలీసు అధికారులకు కాలోని వసులనుండి ఎటువంటి సహకారం కావాలి అన్నమ నుండి మీకు అన్ని విధములుగా సహాయం చేస్తాం అని అధికారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో నిర్మల్ జిల్లా ఉప అధ్యక్షులు నుమాన్ ముధోల్ తాలూకా యూత్ అధ్యక్షులు గోవర్ధన్ ధన భైంసా మండలం అధ్యక్షులు దీక్షిత్ ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## అంతక్రియలో పాల్గొన్న పోచారం కుటుంబ సభ్యులు



**చట్టం, రుద్రూర్ :** నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం పరిధిలోని రుద్రూర్ మండల కేంద్రంలో ని రుద్రూర్ వాస్తవ్యులు, బోధన్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సునీత దేశాయ్,బోధన్ మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు దేశాయ్ కుమారుడు ప్రీతం దేశాయ్ నిన్న గుండెపోటుతో మరణించడం వలన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి. విషయం తెలుసుకుని పోచారం శ్రీనివాసరెడ్డి రెడ్డి ,మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి , పోచారం సురేందర్ రెడ్డి రుద్రూర్ లోని వారి ఇంటికి వెళ్లి ప్రీతం దేశాయ్ పార్థివదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. వెంకటేశ్వరావు దేశాయ్ కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు రుద్రూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డుపై న్యూసెన్స్ సృష్టించిన యువకులపై కేసు నమోదు



**చట్టం ఎల్లారెడ్డి:** స్నేహితుడు పుట్టినరోజు సందర్భంగా రోడ్డుపై న్యూసెన్స్ చేసిన యువకులపై న్యూసెన్స్ కేసు నమోదు చేసినట్టు ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు. ఎల్లారెడ్డి డిఎస్పీ ఆఫీస్ సమీపంలోని బాన్సువాడ ఎల్లారెడ్డి ప్రధాన రోడ్డుపై మంగళవారం రాత్రి స్నేహితుని పుట్టిన రోజు జరుపుకుంటు రోడ్డు పై బైక్ పెట్టీ బైక్ పై కేక్ ఉంచి న్యూసెన్స్ సృష్టించిన యువకులను మంగళవారం రాత్రి అదుపులో తీసుకున్నట్లు ఎస్ఐ. బొజ్జ మహేష్ తెలిపారు. వారి వద్ద బీరు సీసాలు లభ్యం కావడంతో న్యూసెన్స్ కేసు నమోదు చేశామన్నారు. బుధవారం ఉదయం యువకుల తల్లి తండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఎవరైనా రోడ్లపై న్యూసెన్స్ చేస్తే చర్యలు తప్పవని ఎస్సై బొజ్జమహేష హెచ్చరించారు.

## ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గిట్టుబాటు ధర, బోనస్ రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోబిన్ ఖాన్.



**చట్టం రెంజల్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గిట్టుబాటు ధర, బోనాస్ రైతులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోబిన్ ఖాన్ సూచించారు. రెంజల్ మండలంలో బుధవారం రెంజల్, సాటాపూర్, తాడిబిలోలి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల ద్వారా పిఎసిఎస్ పాలకవర్గ సభ్యులు, రైతులు, కార్యాల సిబ్బంది సహకారంతో సహకార సంఘాన్ని అభివృద్ధి చెందే విధంగా చేపట్టాలని సూచించారు. ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మద్దతు ధర ఏ గ్రేడ్ 2320/ రూపాయలు, బి గ్రేడ్ 2300/ రూపాయలు, కొనుగోలు కేంద్రంలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని విక్రయించి లాభలు పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వం సన్నా రకాల వరి ధాన్యాన్ని ప్రోత్సహిస్తూ 500 రూపాయల బోనస్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని గుర్తు చేశారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రైవేట్ దళారులకు విక్రయించిన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మద్దతు ధర, బోనస్ కోల్పోతారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రావణ్ కుమార్, వ్యవసాయ అధికారి శ్రీనివాస్, పిఎసిఎస్ అధ్యక్షులు ఎస్.కె మొహీనుద్దీన్, మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇందిరా, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తీక్ యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గైని కిరణ్, సాయిబాబా గౌడ్, కుర్మ శ్రీను, జి సాయి రెడ్డి, జావిద్, ఎంఎల్ రాజు, నరసయ్య, పిఎసిఎస్ కార్యవర్గ సభ్యులు అగ్గు నారాయణ, బొడ్డోల సాయిలు, పుట్టి సాయిరెడ్డి, ఖదీర్ పాషా, పి జగన్ మోహన్ రెడ్డి, మన్నె సావిత్రి, సీఈవో ఇంద్రసేన్, కార్యాలయ సిబ్బంది ఆర్ సాయి బాబా, జి మురళి కిషోర్, ఎల్ శ్రీనివాస్, సిహెచ్ హరీష్, ఇస్మాయిల్, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

- ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వం
- ఉద్దేశం: ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- గండి చెరువు గ్రామంలో సన్నబియ్యం పంపిణీ పథకం ప్రారంభం



**చట్టం, అబ్దుల్లాపూర్మెట్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు బుధవారం గండి చెరువు గ్రామంలో రేషన్ షాప్ వద్ద రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి,స్పెషల్ ఆఫీసర్ ఇంద్రసేన రెడ్డి, డైరెక్టర్ జక్క కృష్ణారెడ్డి, సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి, రేషన్ దుకాణం ఏజెంట్ భాగ్యమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిహెచ్. భాస్కరాచారి మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ కార్యక్రమాన్ని తెలంగాణలో అమలు చేస్తున్నామన్నారు. ప్రతి నిరుపేద కుటుంబం కడుపునిండా భోజనం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. గత పది సంవత్సరాలలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఇపుడు రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వం ఉద్దేశం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పూజారి కొండలు గౌడ్, మాజీ ఉపసర్పంచ్ శేఖర్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్స్ శ్రీశైలం, లలిత, శేఖర్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుర్రం రంగారెడ్డి, రాజు గౌడ్, బరిగెల రాము, లలిత, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్క మాధవరెడ్డి, సిహెచ్ చారి, కారోబార్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది, యూత్ కాంగ్రెస్ నాయకులు జి. రవి, మరియు గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తిలక్ నగర్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో పాల్గొన్న సీపీ

- చట్ట విరుద్ధంగా ఎవరు పనిచేసిన ఎవరిని వదిలి పెట్టేది, ఉపేక్షించేది లేదు
- అసాంఘిక కార్యకలపాలకు పాల్పడే వారిని తప్పకుండా జైలు కు పంపిస్తాం
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా*)



**చట్టం రామగుండం కమిషనరేట్:** రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిలక్ నగర్ లో పట్టణ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పాల్గొన్నారు. సీపీ కాలనీ ప్రజలతో మాట్లాడి ఈ ప్రాంతంలో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఏదైనా సమస్య విషయంలో డయల్ 100 కాల్ కాని, స్థానిక పోలీసు వారికి సమస్య తెలిపినప్పుడు, సమాచారం అందించినప్పుడు మంచిర్యాల పట్టణ పోలీస్ వారు ఎలా ప్రతిస్పందిస్తున్నారని, భద్రత పరమైన విషయాలపై, పోలీసుల పనితీరుపై అక్కడి వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంతంలోని రౌడీషీటర్స్, సస్పెక్ట్ షీట్స్ లకు కౌన్సిలింగ్ నిర్వహించి వారి ప్రస్తుత పరిస్థితి, జీవన విధానం ను అడిగి తెలుసుకుని ప్రజా జీవనానికి భంగం కలిగించిన, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా పై నిఘా, నియంత్రణలో భాగంగా తిలక్ నగర్ లోని అనుమానస్పద ప్రాంతాలను, ఇండ్లను, ఇంటి పరిసరాలను నార్కోటిక్ డాగ్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. వాహనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..... చట్ట ప్రకారం ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా జీవించే ప్రజలకు పోలీస్ ఎప్పుడు అందుబాటులో ఉంటుంది. వారికీ సహాయ సహకారం అందిస్తాం వారికీ అండగా ఉంటాం అన్నారు. అదేవిధంగా చట్ట విరుద్ధంగా ఎవరు పనిచేసిన ఎవరిని వదిలి పెట్టేది, ఉపేక్షించేది లేదు అని అసాంఘిక కార్యకలపాలకు పాల్పడే వారిని తప్పకుండా జైలుకు పంపిస్తామని సిపి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్ మంచిర్యాల ఏ సి పి ఆర్ ప్రకాష్ మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్, మంచిర్యాల రూరల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## 51మంది కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి

- పదోన్నతుల ద్వారానే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం
- పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది
- పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా



**చట్టం రామగుండం కమిషనరేట్:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో 51మంది కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్ లుగా పదోన్నతి పొందిన అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిశోరే ఝా వారి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని ఎలాంటి రిమార్క్ లేకుండా మిగిలిన సర్వీసును పూర్తి చేసి విధుల్లో మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని అన్నారు. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఎఓ శ్రీనివాస్ , ఆర్ ఐ శ్రీనివాస్, సూపరింటెంట్ లు సందీప్ ,మనోజ్ కుమార్ ,సిసి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ తనిఖీ చేసిన తాసిల్దార్ ఎం డి ముజీబ్





**చట్టం మద్నూర్;** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండల తహసీల్దార్ ఎం డి ముజీబ్ రాష్ట్ర ప్రభుత్వం నిన్నటి నుండి ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టింది దాంట్లో భాగంగా మండలంలోని వివిధ రేషన్ షాపులలో పంపిణీ కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ ఎండి ముజీబ్ గారు తనిఖీ చేశారు. ప్రజలకు సరఫరా చేస్తున్నా తీరును పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఎలాంటి సమస్య రాకుండ సక్రమంగా ప్రజలకు ఇబ్బంది కలగకుండా పంపిణీ చేయాలని డీలర్లను ఆదేశించారు. తహసీల్దార్ గారి వెంట మండల గిర్దవార్ ఎం శంకర్ ఉన్నారు.

## మత్తమాల గ్రామంలో రసవత్తరంగా కుస్తీ పోటీలు




**చట్టం ఎల్లారెడ్డి:** ఎల్లారెడ్డి మండలంలోని మత్తమాల గ్రామంలో ఉగాది ఉత్సవాలను పురస్కరించుకుని, బుదవారం సాయంత్రం కుస్తీ పోటీలు నిర్వహించినట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కుస్తీ పోటీలు రసవత్తరంగా సాగాయి. ఈ పోటీల్లో పాల్గొనేందుకు స్థానికులే కాకుండా పలు గ్రామాల నుంచి, ఇతర మండలాల నుండి పిట్లం, ఖానాపూర్, కిష్టపూర్, నాందేడ్ తదితర ప్రాంతాల నుంచి మల్లయోధులు తరలి వచ్చారు. టెంకాయ కుస్తీ పోటీ నుంచి వెండి కడియాల వరకు పోటీలు రసవత్తరంగా సాగాయి. గెలుపొందిన వారికి రూ.100 నుంచి రూ.1000 వరకు నగదు బహుమతి 45 కుస్తీ పోటీలు నిర్వహించారు. విజేతగా చివరి వరకు నిలిచిన నాందేడ్ గ్రామానికి పాండు కుస్తీ యోధుడికి (5) ఐదు తులాల వెండి కడియం, రూ.2,000 రూపాయల నగదు బహుమతి గ్రామ పెద్దల చేతుల మీదుగా అందజేశారు. కుస్తీ పోటీలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక యువకులతో, గ్రామ పెద్దలు బందోబస్తుగా నిలిచి కుస్తీ పోటీలను విజయవంతం చేశారు. ఈ పోటీలను తిలకించేందుకు గ్రామ ప్రజలే కాకుండా చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి యువకులు, మహిళలు, పెద్దలు భారీగా తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఉష గౌడ్, మాజీ గ్రామ సర్పంచ్ అశోక్ రెడ్డి, మత్తమాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాల్మన్, మత్తమాల సొసైటీ వైస్ చైర్మన్ పద్మారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి, గ్రామ పెద్దలు యువకులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు పిల్లలతో సహా ఆత్మహత్యకు యత్నించిన జంటను కాపాడిన పోలీసులు



**చట్టం, బాసర :**నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలోని పవిత్ర పుణ్యక్షేత్రం చెదురు తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి క్షేత్ర సమీపాన పుణ్య నది గోదావరి వంతెనపైన ఓ జంట ఆత్మహత్యకు పాల్పడుతుండగా బుధవారం అక్కడి విధి నిర్వహణలో ఉన్న బ్లూ కోర్ట్ టీం మోహన్ సింగ్ దీపాలి వారిని కాపాడారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లాకు చెందిన కామాటి గంగ ప్రసాద్ (34) ప్రైవేటు ఉద్యోగం చేస్తారు. బోయగల్లి నిజాంబాద్ పట్టణానికి చెందిన వైశాలి (6) ప్రణవిత (4) ఇద్దరు కుమార్తెలను ద్విచక్ర వాహనంపై తీసుకువచ్చి గోదావరి నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడుతుండగా గమనించిన బ్లూ కోర్ట్ టీం వారిని ఆపారు. ఎట్టికేలకు 3 ప్రాణాలు కాపాడిన బ్లూ కోర్ టీం ను పలువురు భక్తులు గ్రామస్తులు ఇప్పటికే అభినందిస్తున్నారు. అనంతరం నేరుగా బాసర పోలీస్ స్టేషన్కు తరలించి ఎస్సై గణేష్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సై కుటుంబ సభ్యులకు ఎందుకు ఆత్మహత్యకు పడుతున్నారని అడగగా తమ కుటుంబ సమస్య వలన ఈ దుర్ఘటనకు పాల్పడుతున్నామని గంగ ప్రసాద్ తెలిపారు. అనంతరం బాసర ఎస్సై గణేష్ కుటుంబ ఆత్మహత్యకు పాల్పడుతున్న గంగ ప్రసాద్ కు కౌన్సిలింగ్ ఇస్తూ మనోధైర్యాన్ని కల్పించారు. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడకుండా అధైర్య పడవద్దని మనిషి జీవితంలో ఎల్లప్పుడూ సుఖదుఖాలు ఉంటాయి దాన్ని ఎదుర్కున్నప్పుడే మన జీవితం సుఖమయం అవుతుందని అన్నారు. అనంతరం ఇద్దరు పాపలతో పాటు తండ్రి గంగ ప్రసాద్ ను నిజామాబాద్ పట్టణానికి వారి స్వగ్రాహానికి చేరుకునే వరకు చరవాణి ద్వారా సంప్రదిస్తూ పంపించారు. అనంతరం కుటుంబ సభ్యులు పోలీస్ టీంకు ప్రతి ఒక్క ధన్యవాదాలు తెలిపారు.

## బాసర ఆలయం వద్ద గుర్తు తెలియని శవం లభ్యం



**చట్టం, బాసర :** పవిత్ర పుణ్యక్షేత్రం చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ క్షేత్రంలో బుధవారం ఆలయం వద్ద గల కోటి గాజుల మండపంలో గుర్తు తెలియని వ్యక్తి (40) మృతదేహం లభ్యమైనట్లు ఎస్ ఐ గణేష్ తెలిపారు. గత కొద్ది రోజులుగా ఆలయం వద్ద యాచకుడిగా ఉన్నట్లు తెలిపిన స్థానికులు. సంఘటన స్థలాన్ని బాసర ఎస్సై గణేష్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామని పేర్కొన్నారు. ఎవరికైనా ఆచూకీ లభిస్తే బాసర పోలీస్ స్టేషన్కు సంప్రదించాలని కోరారు.

## బాసరలో మరో రేషన్ షాపు ఏర్పాటు చేయండి

- తాహసిల్దార్ కు స్థానికుల వినతి పత్రం అందజేత



**చట్టం, బాసర ;** నిర్మల్ జిల్లా బాసర మండల బాసర పరిధిలోని రవీంద్రాపూర్, శారద నగర్ కాలనీ వాసులకు రేషన్ షాప్ కోసం స్థానిక ప్రజలకు ఇబ్బందులు పడుతున్నా నేపథ్యంలో రవీంద్రాపూర్, శారద నగర్ కాలనీలను కలిపి మరొక రేషన్ షాపు మంజూరు చేయాలని కోరుతూ బుధవారం స్థానిక మండల తహసిల్దార్ పవన్ చంద్రకు వినతి పత్రాన్ని అందించిన కాలనీవాసులు. సానుకూలంగా స్పందించిన తహసీల్దార్ పవన్ చంద్ర పై అధికారులతో మాట్లాడి మీ సమస్యలను తీర్చే విధంగా చూస్తానని అన్నారు. నిబంధనలకు అనుగుణంగా ప్రజల ఇబ్బందులు లేకుండా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫరూక్ అహ్మద్, సంతోష్,బాలు,రామేశ్వర్,అశోక్, అనిల్, సాంబాజీ,పప్పు,జ్ఞానేశ్వర్ తదితరులు ఉన్నారు.

## లీకేజీలు రిపేర్లు చేయరు.. సమస్య పరిష్కరించరు..!



**చట్టం, కుబీర్ :** రోజు రోజుకు భూగర్భ జలాలు అడుగంటడంతో వాటర్ సమస్య తీవ్రమవుతోంది. గ్రామాలలో మిషన్ భగీరథ నీళ్లు అంతంత మాత్రం గానే వస్తున్నప్పటికీ.. లీకేజీలు ఏర్పడడంతో వచ్చిన నీళ్లు కాస్త మురికి పాలు అవుతున్నాయి. మండలంలోని జాంగాం గ్రామంలో వాటర్ సమస్య తీవ్రంగా ఉంది. గ్రామంలో అడుగడుగున లీకేజీలు ఉండడంతో తాగునీరు నేలపాలవుతున్నాయి. దీంతో గ్రామంలో ఉన్న బోరుబాయి వద్ద మధ్య రాత్రి వరకు తాగునీటి కోసం వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లీకేజీలు రిపేర్లు చేపించాలని పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ ను ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తాగునీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు చేపట్టాలని అధికారులకు ఓపక్క మొత్తుకుంటే కిందిస్థాయి అధికారులు మాత్రం పట్టినట్లుగా వ్యవహరించడంపై స్థానికులు సంబంధిత అధికారులపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి లీకేజీలు రిపేర్లు చేయించి వాటర్ సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన బాల్య మిత్రులు



**చట్టం, లోకేశ్వరం :** లోకేశ్వరం మండలం వటొలి గ్రామానికి చెందిన సురేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ముధోల్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన 2000 01 బ్యాచ్ కి చెందిన ఉజ్వల భర్తను కోల్పోయిన విషయాన్ని తెలుసుకున్న బాల్య మిత్రులు అందరూ కలిసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం తమ వంతుగా రూ.36వేల ఆర్థిక సహాయం అందించారు. మిత్రులకు ఆపదలో ఆదుకునేందుకు అందరం ముందుంటామని పేర్కొన్నారు. కష్ట సమయంలోనే తమ వంతుగా ముందుకు వచ్చి మిత్రులందరూ సాయం అందించడం పట్ల పలువురు అభినందించారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
గురువారం
03.04.2025


# రాజీవ్ యువ వికాస పథకం పై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- **జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**




**చట్టం, వికారాబాద్ ప్రతినిధి :** బుధవారం వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి ఎం పి డి ఓ లు, తహసీల్దార్ లు, మున్సిపల్ కమిషనర్ లకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు... ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండల కేంద్రములోరాజీవ్ యువ వికాస కేంద్రం ఏర్పాటు చేసి, రాజీవ్ యువ వికాస కేంద్రాల ద్వారా లబ్ధి దారులనుండి దరఖాస్తు ల సేకరణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఏప్రిల్ 14 వరకు దరఖాస్తులు స్వీకరించండము జరుగుతుందని, రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుందని, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని . నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పదివేల కోట్లు ఖర్చు చేస్తుందని, అధికారులు అంతా మనసు పెట్టి పనిచేయాలని ఆదేశించారు.లబ్ధి దారులకు సంబందించిన కుల, ఆదాయ, ధ్రువీకరణ సర్టిఫికెట్ లను తహసీల్దార్ లు వెంటనే జారీ చేయాలనీ అధికారులకు ఆదేశించారు. 50 వేల వరకు లబ్ధి పొందిన వారికి వారం రోజులపాటు రూ.50 వేల నుంచి రెండు లక్షల వరకు లబ్ధి పొందిన వారికి 15 రోజులపాటు, రూ.2 లక్షల నుంచి నాలుగు లక్షల వరకు ప్రయోజనం పొందిన వారికి నెలరోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని, శిక్షణ పూర్తి చేసుకొని వచ్చిన వారికి వెంటనే గ్రౌండింగ్ చేసి నగదు అందజేయాల్సి ఉంటుందని అన్నారు. జూలై మొదటి వారం వరకు ఈ కార్యక్రమం పూర్తి చేయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ మొదలు గ్రౌండ్ వరకు నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి మండలం లో ఒక యువ అధికారిని నియమించాలని ఆదేశించారు. సన్న బియ్యం పథకం పేదవారి గుండెలో శాశ్వతంగా ఉండాలనే సంకల్పం తో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, ధనిక, పేద అనే తేడా లేకుండ ఉండాలనే ఉద్దేశం తో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని తీసుకు వచ్చిందని, ఈ పథకాన్ని డీలర్లు పక్కద్బందీగా అమలు చేయాలని, డీలర్లు ఎవ్వరు కూడా లబ్ధిదారులకు సన్న బియ్యం కాకుండా దొడ్డు బియ్యం ఇవ్వకూడదని, ప్రతి డీలరు ప్రభుత్వం ఆదేశాల మేరకు సన్న బియ్యం పంపిణీ కి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు..పెట్రోల్ బంక్ లకు సంబంధించి తహసీల్దార్ లు స్థల సేకరణ చేపట్టాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, నవీన్, హనుమంతు రావు, కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సొసైటీ చైర్మన్



**చట్టం, నస్రుల్లాబాద్ :** కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండల కేంద్రంలో, బుధవారం రోజు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సొసైటీ చైర్మన్ గంగారం యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన సందర్భంగా రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో నే ధాన్యాన్ని విక్రయించాలని ఆయన తెలిపారు. ఈ ప్రారంభోత్సవంలో మాజీ సర్పంచ్ అరిగేసాయిలు, మాజీ ఎంపిటిసి కంది మల్లేష్, సీఈవో శ్రీనివాస్, అయినాల లింగం, రైతులు సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిసిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్. ప్రవీణ, సహాయ కార్యదర్శిగా డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు బాధ్యతలు స్వీకరణ



**చట్టం షాద్ నగర్ ప్రతినిధి:**–కన్జ్యూమర్ కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా శ్రీమతి ఎన్. ప్రవీణ, సహాయ కార్యదర్శిగా సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షులు ప్రీతి ప్రమోద్ రాయ్ పాండ్యా నియామక పత్రాలను జారీ చేయగా, జాతీయ కార్యదర్శి సతీష్ బాబు, జాతీయ కార్యవర్గ సభ్యురాలు హరిప్రియ, తెలంగాణ అధ్యక్షులు మామిడి భీమ్ రెడ్డి చేతుల మీదుగా ప్రవీణ, వెంకన్నబాబు నియామక పత్రాలను అందుకున్నారు.ఈ సందర్భంగా జాతీయ న్యాయ సలహాదారులు విశ్రాంత జడ్జి మల్యాద్రి మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి వినియోగదారుడేనని, సమాజంలో నాణ్యత ప్రమాణాలు పాటించేలా కన్జ్యూమర్ కాన్ఫిడరేషన్ సేవలు అందుబాటులో ఉండాలని సూచించారు.నూతనంగా నియమితులైన కార్యదర్శి ప్రవీణ, సహాయ కార్యదర్శి డాక్టర్ వెంకన్నబాబులకు తమ బాధ్యతలపై సూచనలు చేశారు.తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మామిడి భీమ్ రెడ్డి మాట్లాడుతూ... కన్జ్యూమర్ కాన్ఫిడరేషన్ సంస్థను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రతి జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయిలో సంస్థ సేవలను విస్తరించేందుకు కృషి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ న్యాయమూర్తులు చంద్రయ్య, నారాయణ, ఇండియన్ డెంటల్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ప్రొఫెసర్ శ్రీరాములు, రాష్ట్ర ఎంసీ సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఏవి రావు, రాష్ట్ర జనరల్ సెక్రటరీ సుప్రజ, సిసిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా, తమను రాష్ట్ర కార్యదర్శిగా, సహాయ కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు మామిడి భీమిరెడ్డికి, జాతీయ కార్యవర్గ సభ్యురాలు హరిప్రియకు ప్రవీణ,డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం

- **సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిన గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి**



**చట్టం, తూప్రాన్ :** తూప్రాన్ పట్టణంలోని 14వ చౌక ధరలు దుకాణంలో బుధవారం మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ.. రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేయడం చరిత్రాత్మకం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఉగాది కానుక గా ప్రారంభించిన సంగతి తెలిసిందే అని అన్నారు. నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడంతో నిరుపేదలు సంతోషంగా ఉన్నారని ప్రభుత్వం పెదాలకు పెద్దపీట వేసి సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ గా ఉందని ఇందుకు కృషి చేసిన సి.ఎం. రేవంత్ రెడ్డి కి ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో పేదల ఆహార భద్రతకు ప్రభుత్వం పెద్ద పీట వేసింది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభం కానుంది. రెండు రోజుల కిందట హుజూర్‌నగర్ వేదికగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభమైన సన్న బియ్యం పంపిణీ నేటి నుండి తూప్రాన్ పట్టణంలో ఆరంభం కానుంది. రాష్ట్ర జనాభాలో 85 శాతం మంది పేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థ కింద నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ కానుండటం విశేషం అని అన్నారు. రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పు తెచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కి దక్కుతుందని అన్నారు. నేటి నుంచి చౌక ధరల దుకాణాల ద్వారా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ ప్రారంభం కానుందన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సంబంధించి ప్రతి ఒక్కరికీ 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయనున్నారు. ఉగాది పండుగ పురస్కరించుని మార్చి 30వ తేదీన సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభమైందన్నారు. సోమవారం రంజాన్ పర్వదినం అనంతరం 2వ తేదీ బుధవారం ఉత్సాహపూరిత వాతావరణం నడుమ తూప్రాన్ లో సన్న బియ్యం పంపిణీ చేసేందుకు పౌర సరఫరాల శాఖ ద్వార పెదలకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, ఫుడ్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్ రెడ్డి, ఆర్డీవో జయచంద్రారెడ్డి, ఎమ్మార్వో విజయలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ ప్రభూ, అర్.ఐ ప్రేమ్ కుమార్, మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్ లు పల్లెర్ల రవీందర్ గుప్త, జిన్నా భగవాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.ర్యాకల కృష్ణ గౌడ్, బజారు విశ్వరాజు, ఇమామ్ పూర్ ఉప సర్పంచ్ బక్క సత్యనారాయణ గౌడ్, నాగులపల్లి సర్పంచ్ భగవాన్ రెడ్డి, పడాలపల్లి సిద్ధిరాములు గౌడ్, కొత్తపల్లి నర్సింలు, గుర్రం రాము, రామునిగారి నాగరాజు గౌడ్, ఉమర్ భాయ్, హజార్, సమీర్, ఆసును భాయ్, షరీఫ్ భాయ్ షారుక్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తి మరువలేనిది

- **రెవెన్యూ అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్.**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి మరువలేనిదని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ దొరలు, భూస్వాములు, పెత్తందార్లకు వ్యతిరేఖంగా పోరాడిన గొప్ప యోధుడని కీర్తించారు. చివరి శ్వాస వరకు అణగారిన వర్గాల పక్షాన పోరాడిన గొప్ప వ్యక్తి పాపన్న గౌడ్ అని అన్నారు. ఇటువంటి గొప్ప యోధుల జయంతి, వర్ధంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయమని తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇటువంటి పోరాట యోధుల చరిత్రను నేటి తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. అనంతరం వివిధ కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, సిపిఓ జీవరత్నం, గిరిజన సంక్షేమ అధికారి అంబాజీ, ఎస్సీ కార్పొరేషన్ ఈడి శంకర్, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, కుల సంఘాల నాయకులు అమరవీని నర్సా గౌడ్, అనుముల భాస్కర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీకి బయలు దేరిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



**చట్టం, భైంసా :** హెచ్‌సీయూ భూములను కాపాడాలని కోరుతూ బిజెపి ప్రజా ప్రతినిధుల బృందం ఢిల్లీ కి వెళ్లారు.. అందులో భాగంగానే ముధోని నియోజకవర్గ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ ఢిల్లీకి పయనమాయ్యారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల పచ్చటి అడవి భూమిని తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాక్రాంతం చేస్తున్నదని, ఈ భూమిలో అరుదైన రాళ్లు, జింకలు, నెమళ్లు, నక్షత్ర తాబేళ్లు, సరీసృపాలకు ప్రాణాధారమైన చెరువులు ఉన్నాయని ఆయన ఈ సందర్భంగా వివరించారు. సుప్రీం కోర్టు తీర్పును, పర్యావరణ నిబంధనలను ఉల్లంఘిస్తూ చెట్లను, గుట్టలను కూల్చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమ చర్యలను అడ్డుకోవడానికి తెలంగాణ భవన్ ముందు ఆందోళన చేపడతామన్నారు.అనంతరం కేంద్ర మంత్రులను కలువనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు.

## ఎస్సి,ఎస్టి కేసులో ఒకరికి జీవిత ఖైదు

- **జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి.**



**చట్టం, వికారాబాద్ ప్రతినిధి :** 2017 సంవత్సరంలో కోట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఎస్సి, ఎస్టి నేరంలో నిందితునికి జీవిత ఖైదుతో పాటు రూ. 15,000 రూపాయల జరిమానా విధిస్తూ స్పెషల్ సెషన్స్ (ఎస్సి/ఎస్టి కోర్టు) జడ్జ్ ఎం. భవానీ తీర్పు ప్రకటించినట్లు జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి తెలిపారు. కేసు వివరాలు క్రింది విధంగా ఉన్నాయి .. 2017 మార్చి 30 వతేదీన ఉదయం 06.00 గంటల సమయంలో కోట్‌పల్లి గ్రామంలోని కత్వ క్రింది ప్రాంతంలో గుర్తు తెలియని మహిళా శవం ఉందని తెలుసుకొని ఫిర్యాదుదారుడు దొరటి నర్సయ్య గ్రామస్థులతో కలిసి అక్కడికి వెళ్లి పరిశీలించారు. అనంతరం ఆ శవాన్ని తన తమ్ముడి భార్య ఆడవమ్మగా గుర్తించి, వెంటనే పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా, అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. కేసు తీవ్రతను పరిగణనలోకి తీసుకుని, ఈ కేసును హత్య (U/Sec 302 IPC) మరియు ఎస్సి/ఎస్టి (Sec 3(2)(v) Of SC/ST Act 2015) సెక్షన్ల కింద మార్పు చేసి , అప్పటి వికారాబాద్ డీఎస్పీ శ్రీమతి శిరీష రాఘవేందర్ దర్యాప్తు నిర్వహించి, నిందితుడు ఎర్రగొల్ల మహేశ్ (తండ్రి: యాదయ్య, లింగంపల్లి గ్రామం, కోట్‌పల్లి మండలం) హత్యకు పాల్పడ్డాడని నిర్ధారించి అతన్ని అరెస్ట్ చేశారు. అనంతరం కోర్టులో అప్పటి వికారాబాద్ డీఎస్పీ శ్రీమతి శిరీష రాఘవేందర్ దర్యాప్తు పత్రాలు సమర్పించగా, వాదోపవాదనలు విన్న గౌరవ స్పెషల్ సెషన్స్ (ఎస్సి/ఎస్టి కోర్టు) జడ్జ్ శ్రీమతి ఎం. భవానీ గారు నిందితుడికి జీవిత ఖైదు మరియు రూ. 15,000 జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. ఇట్టి కేసులో నిందితునికి శిక్ష పడే విధంగా స్పెషల్ పీపీ ఎస్.ప్రతాప్ రెడ్డి, ఇన్వెస్టిగేషన్ అధికారులు అప్పటి వికారాబాద్ DSP శిరీష రాఘవేందర్, అప్పటి ధారూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ జే.ఉపేందర్, ప్రస్తుత ఐఓ(వికారాబాద్ DSP) ఎన్. శ్రీనివాస్ రెడ్డి , కేసు బ్రీఫింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్, సిడిఓ మహేశ్వర్ రెడ్డి పనిచేయడం జరిగింది. ఇట్టి అధికారులకు జిల్లా ఎస్పీ శ్రీ కె.నారాయణ రెడ్డి,IPS గారు అభినందించడం జరిగింది.

## మురికి కాలువల పూడికలను తీసివేత...



**చట్టం మద్నూర్ ;** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలం పెద్ద ఎక్లారా గ్రామంలో డ్రైనేజీ అప్రశుభ్రంగా ఉండడంతో మరియు మురికి కాలువలు నిండిపోవడంతో గ్రామస్తులు సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్ దృష్టికి తీసుకురావడంతో అయిన స్పందించి గ్రామపంచాయతీ కార్మికులను పిలిపించి మురికి కాలువలను పూడికలను తీసివేసి శుభ్రపరిచినారు. గ్రామంలో ఎప్పటికప్పుడు డ్రైనేజీ వ్యవస్థ చెత్తాచెదరము ఉండకుండా ఎప్పటికప్పుడు గ్రామ సెక్రెటరీ దృష్టికి తీసుకు వెళుతూ తాను స్వయంగా గ్రామస్తులకు గ్రామంలో శుభ్రత పాటించాలని తెలియజేస్తున్నానని తెలిపారు.

## కౌటాలో సన్న బియ్యం పంపిణీ



**చట్టం, ముధోల్ :** నిర్మల్ జిల్లా బాసర మండల పరిధిలోని కోట గ్రామంలో బుధవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పౌరసరపార శాఖ ఆధ్వర్యంలో ఈనెల నుండి రాష్ట్ర ప్రజలకు సన్నబియ్యం అందించడమే లక్ష్యంగా ఎంచుకున్న నేపథ్యంలో కోట డీలర్ మాధవ పటేల్ నేతృతంలో రేషన్ షాప్ వద్ద సుందరంగా తోరణాలు కట్టి రేషన్ కార్డు లబ్ధిదారులకు మిఠాయిలు తినిపించి సన్నబియ్యాన్ని ఇస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇకనుండి పేద నిరుపేద కుటుంబం కాకుండా ప్రతి ఒక్కరికి సమానత్వంతో అందరికీ సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని వారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి బోసులే నారాయణరావు పటేల్, ఇన్చార్జ్ మంత్రి సీతక్క ఆదేశాల అనుసారం ఇటువంటి కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించగా మిఠాయిలు తినిపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాబురావు పటేల్, సాలాపూర్ మాజీ సర్పంచ్ మాధవ్ పటేల్, భోజనం పటేల్, మండల కాంగ్రెస్ యువ అధ్యక్షులు ఆత్మ రావు, శ్రీను, రేషన్ కార్డు లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ సాఫీగా జరగాలి

- **జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** జిల్లాలో సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ సాఫీగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మామడ మండల కేంద్రంలోని రేషన్ షాపును కలెక్టర్ బుధవారం సందర్శించి, లబ్దిదారులకు స్వయంగా సన్న బియ్యం పంపిణీ చేశారు. రేషన్ దుకాణానికి కేటాయించబడిన సన్న బియ్యం నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, కోటాకు అనుగుణంగా బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేసి, దానికి అనుగుణంగా బియ్యం స్టాక్ ఉందా అని పరిశీలించారు. బయోమెట్రిక్ ద్వారా రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్న విధానాన్ని గమనించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రేషన్ దుకాణాలలో సన్న బియ్యం నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లాలో మంగళవారం నుండి సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని, సకాలంలో లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ జరిగేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, పౌరసరఫరాల శాఖ అధికారులు, డీలర్స్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ అభిలాష అభినవ్



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** పదవ తరగతి పరీక్షల చివరి రోజైన బుధవారం మామడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. సీ.సీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? లేదా? అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ఏ.ఎన్.ఎం, సిబ్బంది, టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా పరీక్షలు జరగాలన్నారు.కలెక్టర్ వెంట విద్యాశాఖ అధికారి పరుశురాం, తహసిల్దార్ శ్రీనివాస్, ఇతర అధికారులు , సిబ్బంది ఉన్నారు.

## ఆర్ యు వి పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోండి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వెల్లడి.**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రాజీవ్ యువ వికాసం పథకంపై సంబంధిత అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల నిరుద్యోగులకు స్వయం ఉపాధి కోసం ఆర్థిక చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తులు చేసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆన్ లైన్, ఆఫ్ లైన్ విధానాలలో దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఆఫ్ లైన్ విధానంలో దరఖాస్తులు చేసుకునేందుకు సంబంధిత దరఖాస్తు పత్రాలు మండల ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ దరఖాస్తు ఫారములకు సంబంధిత పత్రాలను జత చేసి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. శాఖల వారీగా ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాజీవ్ యువ వికాసం పథకంపై సందేహాలను నివృత్తి చేసేందుకు హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. దరఖాస్తుదారులు ఎంచుకున్న స్వయం ఉపాధి ఐచ్ఛికాలను బట్టి శిక్షణ ఉంటుందని తెలిపారు. ఏప్రిల్ 14వ తేదీ వరకు దరఖాస్తుల గడువును పెంచారని, ఈ అవకాశాన్ని వినియోగించుకొని అర్హులైన వారందరూ దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.అనంతరం రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ అభిలాష వినోద్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఇన్చార్జి డిఆర్డిఓ శ్రీనివాస్ జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ, సంక్షేమ శాఖల అధికారులు శ్రీనివాస్, శంకర్, అంబాజీ, మోహన్ సింగ్, ఎసిడిపిఓ నాగలక్ష్మి, ఈడిఎం నదీమ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పొత్కపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సిపి



**చట్టం రామగుండం కమిషనరేట్:** రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పొత్కపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించారు. పోలీస్ స్టేషన్ సందర్శించిన సీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, వివిధ కేసులలో సిజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. అనంతరం రిసెప్షన్ సిబ్బందిని అడిగి పిర్యాదుల వివరాలు అడిగి తెలుసుకొన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యను తెలుసుకొని వారికీ భరోసా నమ్మకం కల్పించాలని చట్టపరిధిలో సమస్య పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సీపీ ఎస్ఐ రమేష్ ను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో ఉన్న మావోయిస్టు ప్రభావిత గ్రామాలు, వారి కదలికలు, అజ్ఞాతం లో ఉన్న వారి వివరాలు, ఈ ప్రాంతం లో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి, సమస్యత్మక గ్రామాల, సరిహద్దు ప్రాంత వివరాలు, రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత ఎస్ఐని అడిగి తెలిసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను అడిగి తెలుసుకున్నారు. గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి అక్రమ రవాణా, సరఫరా, నిల్వ, సేవించే వారిపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు.

చట్టం సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
గురువారం
03.04.2025


# యువజన కాంగ్రెస్ పార్టీలో పునాది లాంటిది

- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి
- జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి




**చట్టం , నిజాంసాగర్ :** యువజన కాంగ్రెస్ పార్టీలో పునాది లాంటిదని పార్టీ తీసుకునే ప్రతీ కార్యక్రమంలో యువత ముందుండాలని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం నిజాంసాగర్ మండలంలోని నీటిపారుదల శాఖ గుల్ గోస్తులో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన మొదటి జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువజన కాంగ్రెస్ పార్టీలో పునాది లాంటిదని పార్టీ తీసుకునే ప్రతీ కార్యక్రమంలో యువత ముందుండాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేసి కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాలని కోరారు. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు బలంగా ఉన్నప్పుడే గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ మనుగడ కొనసాగుతుందని పార్టీ ఏ కార్యక్రమాలు ఇచ్చిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలు విజయవంతం చేయాలని వారు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేసిన అభివృద్ధి పనులను అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కొరకు కృషి చేయాలని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ఏమైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించాలని ఆయన అన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ మాట్లాడుతూ.. సర్పంచ్, ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించుకునే ప్రణాళిక వేసుకొని ముందుకు వెళ్లే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందని అన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసే కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ధ్యేయంగా పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ జిల్లా ఇన్చార్జి అమృత సుద్దు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ ఇమ్రోస్, సర్దార్, మన్సూర్,జిల్లా సహాయకులు సాయి బాబు,జిల్లా యూత్ జనరల్ సెక్రెటరీ ఎండి అబ్బు, అజీమ్,రాము రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం రోజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు యామాద్రి భాస్కర్, బిజెపి పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, సీనియర్ నాయకులు రంగన్న మాట్లాడుతూ, నాటి పాలకుల నిరంకుశ పాలనపై పోరాటం చేసిన యోధుడు అని కొనియాడారు. వారి పోరాట స్ఫూర్తిని ఎప్పటికీ మర్చిపోలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో బుధవారం రోజు రేషన్ షాపులో సన్న బియ్యం పథకాన్ని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ప్రజలు అబద్ధపు మాటలు నమ్మవద్దని సూచించారు. ప్రజలు ఎవరు కూడా బియ్యాన్ని అమ్ముకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజాగౌడ్, అధికారులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూరు మండల కేంద్రంలో నూతన ఎంపీడీవో కార్యాలయాన్ని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఆలూరు నూతన ఎంపీడీవో గా గంగాధర్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల ప్రజలకు తమవంతుగా అన్ని రకాల సేవలు అందిస్తామన్నారు. ప్రజలకు ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉంటామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## హనుమాన్ మందిర కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని జిరాయత్ నగర్ లో గల హనుమాన్ మందిర కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి, ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ రాజశేఖర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు విఠోబ శేఖర్, కార్యదర్శి శేఖర్ లు మాట్లాడుతూ, అందరి సహాయ సహకారంతో కాలనీలో ఈ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించుకున్నామన్నారు. తాజా మాజీ కౌన్సిలర్లు ఖాందేశ్ సంగీత శ్రీనివాస్, గంగా మోహన్ చక్రు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరి మాత వార్షికోత్సవంలో పాల్గొన్న వినయ్ రెడ్డి



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని కొటార్మూర్ లో బుధవారం రోజు చౌడేశ్వరి మాత వార్షికోత్సవం సందర్భంగా ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, సందర్శించి చౌడేశ్వరి మాతని దర్శించుకుని మాత ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు ఏఎంసీ చైర్మన్ సాయిబాబా గౌడ్, సిద్దులు గుట్ట డైరెక్టర్ జిమ్మీ రవి, మాజీ కౌన్సిలర్లు కొంతం మురళి, శాల ప్రసాద్, నాయకులు రవి కాంత్ రెడ్డి, నటరాజ్, ఇతర ముఖ్య కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కామారెడ్డి ఆర్టీఏ స్టేట్ టాప్



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** రెవెన్యూ వసూళ్లలో కామారెడ్డి ఆర్టీఏ రాష్ట్రంలోనే టాప్‌లో నిలిచింది. ఈ మేరకు డీటీఓ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.గతేడాది లక్ష్యం రూ.63 కోట్లు ఉండగా, ఈసారి రూ.73 కోట్ల లక్ష్యానికి గాను రూ. 68.19కోట్లు (92.4 శాతం) వసూలు చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో సిబ్బంది ప్రతి ఒక్కరి పాత్ర ఉందన్నారు. అలాగే, హెల్మెట్ ధరించక ఏటా సుమారు 240 మంది మృత్యువాత పడుతున్నారని, ఈ సంఖ్య తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంవీఐ శ్రీనివాస్, ఆర్టీఏ మెంబర్ ఎజాజ్ అహ్మద్, ఏఎంవీఐలు భిక్షపతి, అఫ్రోజ్, సురేష్, సిబ్బంది పాల్గొన్నారు

## యాసంగి వరి ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలు ఏర్పాటు చేయండి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులకు వెల్లడి.



**చట్టం ,నిర్మల్ ప్రతినిధి :** యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ఆమె యాసంగి వరి కొనుగోలు ప్రక్రియ నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. త్వరితగతిన కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సిబ్బందికి శిక్షణను ఇవ్వాలని, కొనుగోలు కేంద్రాలలో సరిపడినన్ని తూకపు యంత్రాలు, తేమ యంత్రాలు, గన్ని సంచులు అందుబాటులో ఉంచాలన్నారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సరిపడినంతమంది హమాలీలు, లారీలను సమకూర్చుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, టెంట్, ధాన్యం మద్దతు ధర తెలిపే బోర్డులు, కంట్రోల్ రూమ్ నెంబర్, కొనుగోలు కేంద్రానికి సంబంధించిన ఏజెన్సీ ఫోన్ నంబర్ లను ప్రదర్శించాలన్నారు. ధాన్యం తూకం జరిగిన 24 గంటల లోపు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు సంబంధించి అన్ని రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్యాడి క్లీనింగ్ యంత్రాల ద్వారా రైతులు తమ వరి ధాన్యాన్ని శుభ్రపరిచి తూకం వేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన నాటి నుంచి రోజువారీగా ధాన్యం కొలుగోలుకు సంబంధించిన వివరాల నివేదికలను అందజేయాలన్నారు. రైస్ మిల్లర్లు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సుధాకర్, ఇన్ చార్జి డీఆర్డీఓ శ్రీనివాస్, ఇన్ చార్జి ఏడి మార్కెటింగ్ గజానంద్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, డీసీఓ కార్యాలయ అధికారి రాజమల్లు, రైస్ మిల్లర్లు, లారీ ట్రాన్స్ పోర్ట్ ప్రతినిదులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ యూనివర్సిటీ సహాయ ఆచార్యుడికి సకాలంలో బి పాజిటివ్ రక్తం అందజేత...

- రక్తానికి ప్రత్యామ్నాయం లేదు..



**చట్టం కామారెడ్డి ప్రతినిధి;** తెలంగాణ యూనివర్సిటీ సారంగాపూర్ లోని బి.ఎడ్ కళాశాలలో సహాయ ఆచార్యులుగా విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్ కు ఆపరేషన్ నిమిత్తమై బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావాల్సిన రక్తం రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడంతో నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన బచ్చు శ్రీధర్ కుమార్ సహకారంతో ఆయుష్ బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేసి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగిందని.డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ 2007 నుండి ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరుగుతుందని ఇప్పటివరకు 25 వేల యూనిట్ల రక్తాన్ని సకాలంలో అందజేసి ప్రాణాలను కాపాడడం జరిగిందన్నారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం సంవత్సర కాలంలోనే 2306 యూనిట్ల రక్తాన్ని సేకరించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకొని దేశంలోనే మొట్టమొదటిసారిగా ఈ ఘనతను సాధించడం జరిగిందని అన్నారు.వైద్య రంగం ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని మానవతా దృక్పథంతో రక్తదాతలు ముందుకు వస్తేనే ప్రాణాలను కాపాడవచ్చునని సకాలంలో రక్తాన్ని అందజేసిన బచ్చు శ్రీధర్ కుమార్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.రక్తదానం చేయాలనుకున్న వారు వారి యొక్క వివరాలను 9492874006 నెంబర్ కి పంపించాలని విజ్ఞప్తి చేశారు.

## బహుజన వీరుడు సర్వాయి పాపన్న గౌడ్



**చట్టం, మెదక్ ప్రతినిధి:** బహుజన వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలకు అదనపు కలెక్టర్ నగేష్, బీసీ సంఘం నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడని అతని సేవలను కొనియాడారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కుల, మత, జాతి విభేదాలు లేకుండా సమసమాజ నిర్మాణ స్థాపన కోసం పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. సర్వాయి పాపన్న 17వ శతాబ్దంలో బహుజన రాజుగా చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితున్ని ఆదుకున్న ఎమ్మెల్సీ కవిత...



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** ఒకవైపు అనారోగ్యం మరోవైపు ఆర్థిక పరిస్థితి బాగాలేక వైద్యం చేసుకోవడంలో ఆలస్యం కావడంతో పరిస్థితి విషమించి కాళ్లు తీసేసిన బాధితుడిని ఎమ్మెల్సీ కవిత ఆదుకున్న సంఘటన ఒకటి సదాశివ నగర్ మండలం పద్మాజివాడ గ్రామంలో జరిగింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి,ఈ గ్రామానికి చెందిన గంగాధర్ రావు అనారోగ్యం పాలై నిజాంబాద్ లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు.ఆయన పరిస్థితి విషమించడంతో చేసేదేం లేక వైద్యులు కాళ్లు తీసివేశారు. అంతవరకు బాగానే ఉన్నా ,డిస్చార్జి చేసే సమయం రావడంతో నాలుగు లక్షల రూపాయలు చెల్లించాలని లేదంటే డిశ్చార్జ్ చేయమని అనగా,అంత డబ్బు తన వద్ద లేదని ఎలాగైనాసరే కొంత తగ్గించాలని ఆ కుటుంబ సభ్యులు ఆసుపత్రి మొరపెట్టుకున్న ఫలితం దక్కలేదు. దీంతో చేసేదేం లేక తమ సదాశివ నగర్ మండలానికి చెందిన మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావును ఫోన్ ద్వారా తమకు జరుగుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తెచ్చారు.వెంటనే స్పందించిన మాజీ జెడ్పిటిసి మీరు నాలుగు గంటలు చూడాలని సూచించారు.వెంటనే ఆయన స్థానిక సంస్థల నిజామాబాద్ ఎమ్మెల్సీ కవిత కు ఫోన్ ద్వారా బాదితుల ఇబ్బందులు చెప్పి ,వెంటనే సాయం చేయవలసిందిగా అభ్యర్థించారు. మీరు సమస్యను తన దృష్టికి తెచ్చారని వాటిని పరిష్కరించే బాధ్యత నాదేనని ఆమె హామీ ఇచ్చారు. వెంటనే స్పందించిన కవిత ఆసుపత్రి యజమాన్యంతో మాట్లాడి తన పీఏ నవీన్ యాదవ్ ఆసుపత్రికి పంపించి, బాధితుల వద్ద ఉన్న డబ్బులు చెల్లించి, లక్ష రూపాయలు మాఫీ చేసి డిశ్చార్జ్ చేయించారు. అంతేకాకుండా మాజీ జెడ్పిటిసి కి ఫోన్ చేసి ఆ కుటుంబ వైద్య ఖర్చులకు సంబంధించిన కాగితాలను వారం రోజుల్లో తనకు అప్పగించాలని ముఖ్యమంత్రి సాహయ నిధి నుంచి వారికి మరింత సాయం అందే విధంగా చర్యలు తీసుకుంటానని, హామీ ఇచ్చారు.కవిత చేసిన సాయం గురించి తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆ గ్రామస్తులు ఎంతో ఆనందపడ్డారు. ఇలాంటి నాయకురాలు పది కాలాలపాటు చల్లగా ఉండాలని వారు భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. ఆ కుటుంబాన్ని బుధవారం మాజీ జడ్పీటీసీ రాజేశ్వరరావు ,మాజీ మండల టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నరసారెడ్డి ,పద్మాజివాడి గ్రామం టిఆర్ఎస్ అధ్యక్షుడు రాజిరెడ్డి, దళిత నాయకుడు నరసాపురం లింగం, పరువయ్య, ధర్మ రావు పేట మాజీ టిఆర్ఎస్ అధ్యక్షుడు కుమ్మరి లింగం, ధర్మారావు పేట సురేష్ తదితరులు పాల్గొన్నారు

## నగరంలో కత్తిపోట్ల కలకలం



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** నిజామాబాద్ నగరంలోని ఆరవ టౌన్ పరిధిలో కత్తిపొట్లు జరిగాయి. బుధవారం సాయంత్రం నగరంలోని బోధన్ రోడ్లు గల నిజాం సాగర్ కెనాల్ కట్ట ప్రాంతంలో షేక్ గౌస్ అనే వ్యక్తిపై ముగ్గురు యువకులు కత్తులతో దాడి చేశారు. పాత కక్షల నేపథ్యంలో యువకుడిపై కత్తితో దాడి చేయగా మూడు చోట్ల కత్తిపోట్లు దిగాయి. ఈ ఘటనలో షేక్ గౌస్ పేగులు బయటకు వచ్చాయి. హుటాహుటిన గౌస్ ను నిజామాబాద్ జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించారు. కూలి పని చేసే చోట యువకులకు మధ్య విభేదాలు ఉండగా అవి కక్షలకు దారితీసాయి. ఈ మేరకు ఆరవ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. రంజాన్ పండగ నాటి నుంచి నిజామాబాద్ నగరంలో ప్రతిరోజు కత్తుల స్వైర విహారం కొనసాగుతోంది. ఇప్పటికీ రెండు పోలీస్ స్టేషన్లో పరిధిలో కేసులు నమోదయ్యాయి.

## 14 వ వార్డ్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం



**చట్టం /పరకాల ;** పేదల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని 14వ వార్డులో ప్రారంభించి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చిత్రపటానికి పరకాల మున్సిపాలిటీ 14వ వార్డు మాజీ కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనారిటీ సెల్ మాజీ అధ్యక్షుడు ఎండీ అలి,పరకాల పట్టణ కాంగ్రెస్ సమన్వయ కమిటీ సభ్యులు మార్క రఘుపతి గౌడ్,14వ వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొక్కిరాల స్వాతి, అమీనా, అశోక్, నాయకులు విజయ్,నజియా మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు తరలిరావాలి

- సభను విజయవంతం చేయాలి..మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**చట్టం/ పరకాల ;** ఈ నెల 27 న ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ సభకు తరలి రావాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు,అభిమానులకు,ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండలోని వారి నివాసంలో నియోజకవర్గంలోని పరకాల మున్సిపాలిటీ,పరకాల,నడికూడా,ఆత్మకూరు,దామెర,గీసుగొండ,సంగేమ్ మండలాల మరియు జిడబ్ల్యూఎంసి పరిధిలోని 15,16,17 డివిజన్లలోని సమన్వయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపాలిటీ,పరకాల,నడికూడ,ఆత్మకూరు,దామెర,గీసుగొండ,సంగేమ్ మండలాల మరియు జిడబ్ల్యూఎంసి పరిధిలోని 15,16,17 డివిజన్ల సమన్వయ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగింది ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**చట్టం /పరకాల;** పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగిందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. బుధవారం సంగెం మండలంలోని గవిచర్ల గ్రామంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. అంతకుముందు మహిళలు ఎమ్మెల్యే కి కోలాటం, డప్పు చప్పులతో ఘనంగా స్వాగతం పలికారు.కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ హయంలో ఆహారభద్ర చట్టాన్ని తీసుకోవచ్చి పేదల ఆకలి తీర్చే ప్రయత్నం చేశామన్నారు. సన్న బియ్యం పథకమును తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి, మంత్రివర్గానికి పరకాల నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరూపరుస్తూ గత ప్రభుత్వం చేసిన అప్పులను తీర్చుతూ, పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తున్నాయని, ఎన్నికలు వచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తామని తెలిపారు. 6 గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామని, ఇప్పటికే సన్న వడ్లకు 500 రూ బోనస్, రైతు రుణమాఫీ, మహాలక్ష్మి పథకం, ఉచిత బస్సు ప్రయాణం, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు,తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఈ నెల నాలుగో తేదీన పరకాల పట్టణ కేంద్రంలోని లలిత కన్వెన్షన్ హాల్లో నిర్వహించే మెగా జాబ్ మేళాను పరకాల నియోజకవర్గ నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# కేసులో ఈనాడు విలేకరి రిమాండ్..

- సహకరిస్తే కఠిన చర్యలు...
- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర..



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** నిషేధిత అల్ప్రాజోలం తయారీ, విక్రయం కేసులో ఈనాడు విలేకరి శ్రీనివాస్ గౌడ్‌ను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ రాజేష్ చంద్ర వెల్లడించారు. ఇదే కేసులో గతనెల 30న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేయగా, పరారీలో ఉన్న ఏ4 శ్రీనివాస్ గౌడ్ బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. నిందితుడి వద్ద నుంచి సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. శ్రీనివాస్ గౌడ్ హైదరాబాద్‌కు చెందిన బొడ్డు కృష్ణ నుంచి నిషేధిత అల్ప్రాజోలం కొనుగోలు చేసి, కల్లులో కలిపి తన దుకాణంలో విక్రయిస్తున్నట్లు గుర్తించామన్నారు. నిషేధిత మత్తు పదార్థాలు కలిగి ఉన్నా, విక్రయించినా చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.

# సిబ్బంది సమయపాలన పాటించాలి డాక్టర్ రమేష్



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూరు మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని బుధవారం రోజు ఆర్మూర్ డిప్యూటీ డి.ఎం.అండ్ హెచ్.ఓ డాక్టర్ రమేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఉద్యోగి సమయపాలన పాటిస్తూ రోగులకు అందుబాటులో ఉండి సరైన చికిత్స అందించాలని ఆదేశించారు. తదుపరి, చిన్నపిల్లల వ్యాధి నిరోధక టీకాలను పరిశీలించిన ఆయన, వేసవి కాలం దృష్ట్యా వ్యాక్సిన్ కోల్డ్ చైన్ మెయింటెయిన్ అయ్యేలా చూడాలని సూచించారు. టీకాలకు వచ్చే పిల్లల జాబితాను ముందుగానే సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించిన డాక్టర్ రమేష్, అన్ని వివరాలు సరిగ్గా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు జమున, రాజగంగు, ఆశ కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల పోరు గర్జనలో పాల్గొన్న ఎమ్మెల్యే



**చట్టం, రామగుండం:** దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశపెట్టి రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్లో నిర్వహించిన బీసీల పోరు గర్జన లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బీసీ సంఘం నాయకులతో కలిసి *రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.

# 130 మంది స్వాములకు హనుమాన్ మాల ధారణ



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా మెండోర మండలం శ్రీరామ్ సాగర్ పోచంపాడు గంగానది తీరాన ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మామిడిపల్లి హైటెక్ పంతులు ప్రశాంత్ గురుస్వామి, ఆధ్వర్యంలో 130 మంది స్వాములకు హనుమాన్ మాల ధారణ చేశారు. అనంతరం పంతులు మాట్లాడుతూ ఎన్నడు లేని విధంగా ఈ సంవత్సరము చాలామంది హనుమాన్ మాల ధరించడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో హిందూ సనాతన ధర్మమే ఈ ప్రపంచాన్ని ఏలుతుందని తెలియజేశారు. ఈ మాలధారణ వేసిన వారిలో కలిగోట ప్రశాంత్, మహేష్, టైగర్ శీను, నిఖిల్, మదన్, మణికంఠ తదితర స్వాములు పాల్గొన్నారు.

# అగ్నివీర్ గా ఎంపికైన విద్యార్థి శ్రీపాల్



**చట్టం, కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మేట్ పల్లి పట్టణంలోని రామక్రిష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో బికాం పూర్తి చేసుకున్న మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామానికి చెందిన కొడిమ్యాల శ్రీపాల్ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అగ్నివీర్ ఫలితాలలో అగ్నివీర్ గా ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా శ్రీపాల్ ను కళాశాల కరస్పాండెంట్ యాద రామక్రిష్ణ డైరెక్టర్ గాడిపెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, అధ్యాపక బృందం అభినదించారు.

# రోడ్డుపై న్యూసెన్స్ సృష్టించిన యువకులపై కేసు..



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** ఎల్లారెడ్డి బాన్సువాడ ప్రధాన రోడ్డుపై మంగళవారం రాత్రి స్నేహితుని పుట్టిన రోజు జరుపుకుంటూ రోడ్డు పై బైక్ పెట్టీ బైక్ పై కేక్ ఉంచి న్యూసెన్స్ సృష్టించిన యువకులను రాత్రి అదుపులో తీసుకున్నట్లు ఎస్ఐ. బొజ్జ మహేష్ తెలిపారు. వారి వద్ద బీరు సీసాలు లభ్యం కావడంతో న్యూసెన్స్ కేసు నమోదు చేశామన్నారు. బుధవారం ఉదయం యువకుల తల్లి తండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఎవరైనా రోడ్లపై పుట్టిన రోజు వేడుకల పేరుతో న్యూసెన్స్ చెస్తే చర్యలు తప్పవున్నారు.

# ప్రజాపాలనలో సన్న బియ్యం పంపిణీ సాధ్యం



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** మాచారెడ్డి రేషన్ షాపుల ద్వారా ఉచితంగా సన్నబియ్యం పంపిణీ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనతోనే సాధ్యమని మండల అధ్యక్షుడు నౌసిలాల్ నాయక్ అన్నారు. బుధవారం మచారెడ్డి మండలం గజ్జనాయక్ తండాలో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రావుల ప్రభాకర్, మండల మైనార్టీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు అస్లం తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్ జవహర్ నగర్ డంపింగ్ యార్డు ను పరిశీలించిన కలెక్టర్లు, కమిషనర్

- ఆధునిక టెక్నాలజీ తో చెత్త నుండి వేరు చేస్తున్న వివిధ పద్ధతుల పరిశీలన
- జీడబ్ల్యూఎంసీ పరిధిలోనూ ఇదే తరహా విధానం అమలుకు యోచన
- శుక్రవారం నాడు రాంపూర్ డంపింగ్ యార్డు ను పరిశీలించనున్న రాంకీ సంస్థ ప్రతినిధులు





**చట్టం /హనుమకొండ ;** హైదరాబాద్ జిహెచ్ఎంసి పరిధిలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డును హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే బుధవారం సందర్శించారు. జీహెచ్ఎంసీలో అమలవుతున్న ఘన వ్యర్థాల నిర్వహణ పద్ధతి, చెత్త నుంచి విద్యుత్తు తయారీ, చెత్త ట్రాన్స్ఫర్ తయారీ స్టేషన్లను వారు పరిశీలించారు. హైదరాబాద్ లోని వివిధ డివిజన్ల నుండి చెత్తను ఏ విధంగా తరలిస్తున్నారు, డంపింగ్ యార్డు వద్ద ఎలాంటి పద్ధతులను అనుసరిస్తు న్నారు, చెత్తను ఏ విధంగా రీసైక్లింగ్ చేస్తున్నారనే విషయాలను క్షేత్రస్థాయిలో ఇరువురు కలెక్టర్లు, కమిషనర్ అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై స్టడీ టూర్‌లో భాగంగా డంపింగ్‌యార్డ్‌ను సందర్శించిన కలెక్టర్లు అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెత్త నుండి వేరు చేయడానికి అనుసరిస్తున్న ఆధునిక పద్ధతులు, వ్యర్థ పదార్థాల ద్వారా వివిధ రకాల ఉత్పత్తి, నిర్వహణ గురించి కలెక్టర్లు, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ లకు ఘన వ్యర్థాల నిర్వహణ చేపడుతున్న రాంకీ సంస్థ ప్రతినిధులు వివరించారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ కు ప్రతిరోజు వస్తున్న 1000 మెట్రిక్ టన్నుల చెత్త, సెగ్రిగేషన్, ఆ తదుపరి ప్రక్రియ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాంకీ సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని వివిధ డివిజన్ల నుండి డంపింగ్ యార్డ్ కు వస్తున్న చెత్త, ఇతర వ్యర్థాలను ఏ విధంగా చేస్తే బాగుంటుందని సంస్థ ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లగా శాశ్వత పరిష్కారానికి ఉన్న అవకాశాలను పరిశీలించేందుకు వరంగల్ కు ఒక కమిటీని శుక్రవారం నాడు పంపించనున్నట్లు రాంకీ సంస్థ ప్రతినిధులు కలెక్టర్లకు వివరించారు. ఈ సందర్భంగా హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ చెత్తతో విద్యుత్తును ఉత్పత్తి చేయడం అద్భుతమని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని చెత్తను జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌కు తరలించి ఆధునిక టెక్నాలజీతో అద్భుతాలు సృష్టించడం అభినందనీయమని కలెక్టర్లు కొనియాడారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డులో చెత్త నుంచి కరెంట్, గ్యాస్‌ను తయారు చేస్తున్న విధానాన్ని పరిశీలించామని, ఇదే తరహాలో గ్రేటర్ వరంగల్ లో అభివృద్ధి చేస్తామని చెప్పారు. డంపింగ్‌యార్డ్‌లో కొత్త టెక్నాలజీతో చేస్తున్న అధ్యయనాలు బాగున్నాయని వారు ఈ సందర్భంగా కితాబిచ్చారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాంపూర్ డంపింగ్ యార్డును జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వద్ద సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణ బాధ్యతలను నిర్వహిస్తున్న రాంకీ సంస్థ ప్రతినిధులు శుక్రవారం సందర్శించనున్నారు. రాంపూర్ డంపింగ్ యార్డ్ వద్ద ఎలాంటి పద్ధతులను అనుసరిస్తే ఇబ్బందులు ఉండవనే అవకాశాలను పరిశీలిస్తారు.

# సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లబ్ధి

- హవేలీ ఘన్పూర్ మండలం రేషన్ షాపులను తనిఖీ చేసిన కలెక్టర్



**చట్టం, మెదక్ ప్రతినిధి:** సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లబ్ధి చేకూరుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. బుధవారం, హవేలీఘన్పూర్ మండలంలోని రేషన్ షాపులో ఏర్పాటు చేసిన సన్న బియ్యం పంపిణీ లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిన నేపథ్యంలో, లబ్దిదారులకు సజావుగా బియ్యం పంపిణీ చేస్తున్నారా లేదా అని పరిశీలన జరిపారు. స్వయంగా మీ కుటుంబంలో ఎంతమంది నివాసం ఉంటున్నారు,.రేషన్ కార్డులు కలిగిన కుటుంబాలలోని సభ్యుల సంఖ్యకు అనుగుణంగా బియ్యం నిల్వలు కేటాయించబడ్డాయా అని ఆరా తీశారు. ఇప్పటి వరకు ఎంత పరిమాణంలో బియ్యం పంపిణీ జరిగింది, ఇంకా ఎంత మందికి పంపిణీ చేయాల్సి ఉంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి నిరుపేదకు లాభం చేకూర్చే విధంగా సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే ఫోర్టిఫైడ్ రేషన్ బియ్యంలో అత్యధిక విలువ గల పోషకాలు, విటమిన్లు కలిగి ఉంటాయని తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. ఈ సన్న బియ్యాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో హవేలీ ఘన్పూర్ తాసిల్దార్ సింధూ రేణుక, సంబంధిత ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ కౌంటర్ పేరుతో హతమార్చడం ప్రజాస్వామ్య విరుద్ధం

- బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు.



చట్టం, భూపాలపల్లి ప్రతినిధి: ప్రముఖ మావోయిస్టు నేత జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండి గ్రామం చేనేత కుటుంబానికి చెందిన విద్యావంతురాలు విప్లవ సిద్ధాంతాలకు ఆకర్షితురాలై విద్యార్థి దశలోనే మావోయిస్టు పార్టీలో చేరి కవిగా, రచయితగా, పోరాట యోధురాలుగా అంచలంచలుగా ఎదిగి ప్రజా ఉద్యమాలలో కీలక పాత్ర పోషించిన రేణుకను ఛత్తీస్ గడ్ దండకారణ్యంలో ఎన్కౌంటర్లో హతమార్చడం అత్యంత దారుణమని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటి పాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. 2026 వరకు నక్సలిజాన్ని రూపుమాపుతామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించిన తర్వాత ఎన్నికౌంటర్ లు అంతులేకుండా జరుగుతున్నాయన్నారు. ఎన్ కౌంటర్లతో ప్రజా పోరాటాలు ఆగుతాయనుకోవడం భ్రమేనన్నారు . శ్రమ దోపిడి , పీడన ,ఆర్థిక అసమానత్వం ఉన్నంతకాలం ప్రజా పోరాటాలు కొనసాగుతూనే ఉంటాయన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకొని మావోయిస్టులతో చర్చలు జరిపి శాంతియుత వాతావరణం నెలకొనేందుకు చర్యలు చేపట్టాలన్నారు.బిజెపి పాలనలో పౌర హక్కులకు, ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి తీరని ప్రమాదం ఏర్పడిందని రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజాస్వామ్య వాదులంతా ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావలసిన సమయం ఆసన్నమైందన్నారు. మావోయిస్టు పార్టీ తన విధానాలను సమీక్షించుకొని జన జీవన స్రవంతిలో చేరి ప్రజాస్వామ్య శక్తులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని వెంకట్రాములు పిలుపునిచ్చారు .

# తెలంగాణ చత్రపతి సర్వాయి పాపన్న



**చట్టం, భూపాలపల్లి ప్రతినిధి :** రాజ్యాధికారం కోసం పోరాడి సింహంస్వప్నమని ,భూపాలపల్లి గౌడ సంఘం జిల్లా నాయకుడు చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి 315 వర్ధంతి సందర్భంగా చర్లపల్లి వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ,బహుజన సింహం.అగ్రవర్ణ దోపిడి వ్యవస్ట మీద తిరుగుబాటు చేసిన ధైర్య శాలి.17 వ శతాబ్ది లోనే తెలంగాణ గడ్డ మీద పోరు వి త్త నాలు నాటిన విప్లవ,కారుడు. తెలంగాణ పౌరుశమును పోత పోసుకున్న గౌడ్,సాబ్,సర్వాయిపాపన్న.ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రస్తుత జనగాం జిల్లా రఘునాథ పల్లి మండలం ఖిలాశాపూర్ లో 1650 ఆగస్టు 18 న వీరు జన్మించారు.రాచరిక వ్యవస్థ,నీడలోజమీందారులు,జాగీరుదారులు సాగిస్తూ వున్న అరాచకములను ప్రత్యక్షంగా చూడటంతో చిన్న తనం లోనే తిరుగుబాటు లక్షణం నరనరాన జీర్ణించుకుంది.ఎలాగయిన నిరంకుశత్వంని సమాధి చేయాలని అనుకున్నాడు.ప్రజల కోసం పోరు బాట పట్టారు.బహుజన వర్గాల కులాలను ఏకం చేశారని వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. మార్క శరత్ బాబు మాట్లాడుతూ భూస్వాములు,వ్యాపార గడీల మీద,కోటల మీద దాడి చేసారు.సంపదను బహుజన పేదలకు పంచారు.పన్నెండు మందితో ప్రారంభం అయిన పాపన్న గౌడ్ సైన్యం పన్నెండు వేలకు చేరింది.చిన్న చిన్న సంస్థానములను ఆక్రమించి రాజ్యాన్ని విస్తరింప చేశారని వీరు జన్మించిన జనగామ జిల్లాకి,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగా నామకరణం చేయాలి

# 4న మెదక్ లో విద్యుత్ గ్రీవెన్స్ డే

- జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెడింగ్ ఇంజనీర్ శంకర్



**చట్టం, మెదక్ ప్రతినిధి:** విద్యుత్ వినియోగదారుల సమస్యలపై మెదక్ పట్టణంలోని జిల్లా విద్యుత్ శాఖ సర్కిల్ కార్యాలయంలో ఈ నెల 4న సి.జి.ఆర్ .ఎఫ్ (కన్స్యూమర్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ ఫోరమ్ ) హైదరాబాద్ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ డే నిర్వహించనున్నట్లు మెదక్ జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెడింగ్ ఇంజనీర్ .శంకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి హాజరయ్యేవారు ఆధార్ కార్డు, కరెంటు బిల్లు రసీదు తీసుకొని రావాలని పేర్కొన్నారు. ఈ నెల 4న ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 01:00 వరకు గ్రీవెన్స్ డే నిర్వహించనున్నట్లు చెప్పారు. మెదక్ డివిజన్ మరియు తూప్రాన్ డివిజన్ పరిధి లోని విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# డీఆర్‌యూసీసీ మెంబర్‌గా అనుమాస శ్రీనివాస్



**చట్టం, రామగుండం:** పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం రామగుండం పట్టణానికి చెందిన సౌత్ అనుమాస శ్రీనివాసుని కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజన్ డి ఆర్ యు సి సి మెంబర్ గా నియమించడం జరిగింది.ఈ సందర్భంగా అనుమాస శ్రీనివాస్( జీన్స్) మాట్లాడుతూ ఈ నియమకనికి సహకరించి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, గడ్డం వంశీకృష్ణ, పెద్దపల్లి పార్లమెంట్ మెంబర్ పి. మల్లికార్జున్ కు అను మాస శ్రీనివాస్ (జీన్స్) ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**చట్టం, మెదక్ ప్రతినిధి:** మెదక్ జిల్లా నార్సింగ్ మండలంలోని రాష్ట్ర ప్రభుత్వం పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతోనే కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. నార్సింగి మండల కేంద్రంలో రామాయణం పేట పట్టణంలో గురువారం షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని అయన పేర్కొన్నారు. నార్సింగ్ మండలంలో 7 లక్షల 812 రూపాయలు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా లబ్ధి పొందడం జరిగిందని, అలాగే రామాయంపేట పట్టణంలో కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ 18 లక్షల 20వేల రూపాయలు తొమ్మిది గ్రామాల్లోని 18 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు అలాగే సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీలో భాగంగా 19 మందికి 9, లక్షల 77 వేల రూపాయలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నార్సింగ్ తాసిల్దార్ కరీం,రామాయంపేట తాసిల్దార్ రజని, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌సీయూ భూముల వేలాన్ని ఆపాలి




**చట్టం, రామగుండం:** సిపిఎం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ హాజరై మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి సంబందించిన 400 ఎకరాల భూమిని ఈమధ్య కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వడానికి సిద్ధపడింది. దీన్ని వ్యతిరేకిస్తూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు ఆందోళనలు నిర్వహిస్తే వాటిని అణచివేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో విద్యార్థులపై జులుం చేయించింది. దీన్ని నిరసిస్తూ విద్యార్థులకు అండగా సిపిఎం రాష్ట్ర కమిటీ యునివర్సిటీ ప్రధానగేటు ముందు నిరసన చేయడం జరిగింది. పోలీసులు వచ్చి నాయకులపై, విద్యార్థులపై దురుసుగా ప్రవర్తించి సుమారు 430 మందిని అరెస్టు చేసి కేసులు పెట్టినారని అన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు నిరసనలు పిలుపివ్వడం జరిగింది. అందులో భాగంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలుపడం జరిగింది. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నేషనల్ మోనిటైజేశన్ పైప్ లైన్ పేరుతో ప్రభుత్వ భూములు ప్రైవేటు వారికి కట్టబెడితే మేమేం తక్కువ కాదన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే దారిలో నడుస్తూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి సంబందించిన 400 ఎకరాల భూమిని ప్రైవేటు వారికి అప్పచెప్తుందని ఈ విధానాన్ని విరమించుకోవాలని అన్నారు. లేకుంటే భవిష్యత్ లో ఆందోళనలు ఉధృతం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వంను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి, రామాచారి, జిల్లా కమిటీ సభ్యులు మేదరి సారయ్య, బిక్షపతి, గణేష్, ఎస్.రవీందర్, నాయకులు తుమ్మల రాజారెడ్డి, నెర్వట్ల నర్సయ్య,నాగమణి, లక్ష్మా రెడీ,నరహరి తదితరులు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD AND PRINTED AT INDUR OFFSET PRINTERS, OPPOSITE CHEER HANUMAN TEMPLE, WEEKLY BAZAR, NIZAMABAD DISTRICT,TELANGANA 503001., AND PUBLISHED AT: H.NO. 3-3-486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD DISTRICT, TELANGANA - 503001.,EDITOR: SIRIGADA PRASAD. RNI.NO. TELTEL/2010/32350. CELL ;9948884497. PRASADSIRIGADA27@GMAIL.COM